అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-హనుమకొండ

ములుగు,
భూపాలపల్లి,
జనగామ,
మహబూబాబాద్



8 పేజీలు | గురువారం 11 జులై 2024 | www.navatelangana.com

ఆయిల్‌పామ్ సాగులో జాగ్రత్తలు...

- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1124మంది రైతులు 3394 ఎకరాల్లో సాగు

3లో..





కూరగాయల సాగుకు

సబ్సిడీల ఎత్తివేత

- వార్షిక ప్రణాళికలో తీవ్ర జాప్యం
- ప్రోత్సాహమేదీ ?

6లో..



పచ్చి రొట్ట విత్తనంతో...

రైతులకు ఎంతో మేలు

- వ్యవసాయ అధికారి వీరాసింగ్

గుర్తింపు లేని షాపుల్లో

కొనుగోలు చేయొద్దు

ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్

3లో..

సాంకేతిక సూచనలు పాటిస్తేనే...

అధిక దిగుబడులు

-ఖరీఫ్ ప్రణాళికలు సిద్ధం

-మండల వ్యవసాయాధికారి అత్తె సుధాకర్



3లో..





విత్తనాల కొనుగోలులో....

జాగ్రత్తలు పాటించాలి

వ్యవసాయ విస్తరణ అధికారి ధర్మేంద్ర



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రైతులు విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు పాటించాలని మహాదేవపూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ధర్మేంద్ర తెలిపారు. ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ రైతులు లైసెన్స్ కలిగిన వ్యక్తుల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తనాల కొనుగోలుకు సంబంధించి రైడ్ రసీదు పొందాలని అన్నారు. ఆ రసీదు పంటకాలం పూర్తి వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి ప్యాకింగ్ లేని విత్తనాలు విక్రయించినా తీసుకోకూడదని అన్నారు. ప్యాకింగ్ లేని విత్తనాలు ఎవరైనా విక్రయిస్తే వ్యవ సాయ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రసిద్ధ పై లాట్ నెంబర్‌తో పాటు తయారైన తేదీ గడువు తేదీ తప్పనిసరిగా గమనించాలని తెలిపారు. విత్తనాల డీలర్లు ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయించినా, విత్తనాల కొరత సృష్టించినా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ సూచనలకు వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్, రచనను సంప్రదించొచ్చని అన్నారు.

పత్తి అధిక సాంద్రత పద్ధతిలో

సాగు లాభాలు

వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ రాజు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పత్తి అధిక సాంద్రత పద్దతిలో సాగు చేస్తే దిగుబడి బాగా వస్తోందని మహాదేవపూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస రాజు అన్నారు. మండలంలోని నాచారం, ఆన్‌సాన్‌పల్లి గ్రామాల్లో దుక్కుల్లో విత్తనాలు విత్తే ప్రదేశాల్లో క్షేత్ర స్థాయిలో పత్తి చేనులను వ్యవసాయ అధికారులు పరిశీలించి అవగాహన కల్పిస్తున్నారు. వర్షపాతం నమోదు రీత్యా త్వరగా పత్తి విత్తనాలు విత్తుకోవాలని మండల సాంకేతిక వ్యవసాయ అధికారి ముంజ మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారి మనిషా రైతులకు సూచిస్తున్నారు. ప్రతిని అధిక సాంద్రత పద్దతిలో విత్తుకోవడం వల్ల మొక్కల సంఖ్య పెరిగి అధిక దిగుబడి పొందవచ్చని పేర్కొంటున్నారు.

రైతులు సాంకేతిక సూచనలు పాటిస్తేనే...

అధిక దిగుబడులు

ఖరీఫ్ ప్రణాళికలు సిద్ధం మండల వ్యవసాయాధికారి అత్తె సుధాకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతులు సాంకేతిక సూచనలు పాటిస్తేనే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవ సాయాధికారి అత్తె సుధాకర్ అన్నారు. వానా కాలం సీజన్ ప్రారంభం నేపథ్యంలో మండలం లోని ఖరీఫ్ సీజన్ ప్రణాళికలు, వ్యవసాయ పరిస్థితులపై మండల ఏవో అత్తె సుధాకర్ తో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ. వివరాలు ఆయన మాటల్లోనే...

నవతెలంగాణ : మొత్తం రైతులు, కౌలు రైతులు, వారి పరిస్థితులపై ?

ఏవో : మండలంలో మొత్తం 9,851 రైతులు, 578 మంది కౌలు రైతులు ఉన్నారు. వానాకాలం సీజన్ పంటలకు సిద్ధమైయ్యారు. ఇప్పటికే వారికి సబ్సిడీలో జీలుగ విత్తనాలు అందజేసాం.

నవతెలంగాణ : రైతు బంధు, పీఎం కిసాన్, రైతుబీమాపై పూర్తి వివరాలు ?

ఏవో : మండలంలో రైతుబంధు 9,560 మందికి, పిఎం కిషాన్ 2,528 మందికి, రైతు బీమా 5,683 చేయించుకోగా ఇప్పటికి 151 మంది మరణించిన రైతులు బీమా పొందారు.

నవతెలంగాణ : ఖరీఫ్ సాగు, పంటల వివరాలు ?

ఏవో : ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 22,500 ఎకరాల్లో వివిధ పంటలు సాగు ఖరారు అ యింది. వరి 15,500, పత్తి 3,000, మిర్చి 2,500, ఇతర పంటలు 1500 ఎకరాల్లో సాగుకు ఖరారైంది. మండలంలో ఆయిల్ పామ్ 188 ఎకరాల్లో వేశారు.

నవతెలంగాణ : ఎరువులు, విత్తనాలు, అనుమతులున్న దుకాణాలు ?

ఏవో : ఖరీఫ్‌లో దొడ్డు వరి, సన్న వరి దాదాపు సమానంగా పెట్టె అవకాశం ఉంది. ఇందుకు 300 టన్నుల వరి విత్తనాలు 8వేల పత్తి విత్తనాల ప్యాకెట్స్, 3 క్వింటాళ్ళు మిర్చి వి త్తనాలు అవసరం ఉంది. అయితే ఇప్పటికే 15.9 టన్నుల జీలుగు విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేశాం. మండలంలో 28 అనుమతు లున్న దుఖానాలు ఉన్నాయి.

నవతెలంగాణ : పచ్చిరొట్టెతో పంటలకు ఏయే లాభాలున్నాయి?

ఏవో : పచ్చిరొట్టెతో నెలకు పోషకాలను అందిస్తోంది. 30 నుంచి 40 రోజులకు పూత దశలో నెలలో కలియ దున్నాలి.తద్వారా నెల లో పోషకాలు, సేంద్రియ పదార్థాలను పెం పొంది స్తోంది. నేలకోతను నివారించి, నెలపా దను రక్షి స్తుంది. ఎకరం భూమిలో పచ్చిరొట్టె కలియ దున్నడం ద్వారా ఎకరాకు సిపార్సు చేసిన యూ రియాలో బ్యాగు యూరియా తగ్గించుకోవచ్చు.

నవతెలంగాణ : వరిలో అధిక దిగుబడులు రావాలంటే ?

ఏవో : వెదజల్లే పద్దతిని అవలంభించాలి. దీంతో కూలీల భారం కూడా తగ్గనుంది. వరి విత్తనాలను భూమిలో దున్ని దుక్కి చేసుకోవాలి. సరైన దుక్కులు చేసుకొని ఎకరాకు 10 నుంచి 12 కిలోల విత్తనాలు చల్లుకోవాలి. విత్తిన 48 గంటల లోపు పెండి మితలాన్ 1.2 లీటర్ల కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. సాధారణంగా వానా కాలం వర్షాలు పడి పంటకు సరిపోతాయి. కానీ వారం రోజుల కన్నా ఎక్కువ మెట్ట ఉంటే నీటి తడులు ఇవ్వాలి. వానాకాలం వర్షాలను సద్విని యోగం చేసుకొని సకాలంలో వరి విత్తుకోవడం



తద్వారా దిగుబడులు వస్తాయి.

నవతెలంగాణ : పత్తి పంటలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి.

ఏవో : ప్రస్తుతం పత్తి విత్తడానికి దుక్కులు దున్ని రైతులు సిద్ధంగా ఉన్నారు.రైతులు తేలిక పాటి తొలకరి చిరు జల్లులతో విత్తకుండా, దు క్కులు నానేలా వర్షాలు కురిస్తే విత్తాలి.మొలక దశలో చెల్లల్లో ఉన్న నీటిని బయటకు వెళ్లేలా ఏ ర్పాటు చేయాలి. వర్షాలు లేని సమయంలో గొ ర్రు, గుంటుక తోలితే కలుపు నియంత్రణతో పాటు భూమి అరుతుంది. 25 కిలోల యూరి యా, 25కిలోల పోటాష్ కలిపి ఎకరా విస్తీ ర్ణంలో వేయాలి. ఒక వేళ భూమిలో ఎరువులు వేయదానికి వీలు కానీ పక్షంలో పాలిపిజ్ (19,19,19) లేదా మల్టికే (13-0-45) లేదా యూరియా 10 గ్రాముల లీటర్ నీటిలో కలిపి మొక్కలపై పిచికారీ చేయాలి. గడ్డిజాతి కలుపు మొక్కల నివారణకు క్విక్లో పాస్ ఇడైల్ 2 మిల్లి లీటర్లు పేస్ పైరి దయోబ్యాక్ సోడియం 1.25 మిల్లి లీటర్లు లీటర్ నీటిని కలిపి 20-25 రోజుల వయస్సులో పిచికారీ చేయాలి.

ఆయిల్‌పామ్ సాగులో

జాగ్రత్తలు



నవతెలంగాణ-భూపాలపల్లి డెస్క్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. 1124మంది రైతులు 3394 ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారు. 2021-22లో 112మంది రైతులకు 353ఎకరాల్లో, 2022-23లో 609 మందితో 1878 ఎకరాల్లో 2023-24లో 403 మందికి 1164 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్క లు నాటారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల తరువాత పుష్పిస్తాయి. ఒకే చెట్టుపై మగ, ఆడ. పుగుత్తులు వేరు వేరుగా వస్తాయి. ఆయిల్ పామ్ పరపరాగ సం పర్కం గాలి, కీటకాల ద్వారా జరుగుతుంది. ఇలాడోబియాస్ కామెరూనికస్ అనబడే కీట కాన్ని (వీవిల్) రెండున్నర సంవత్సరాల తర్వాత తోటలో విడుదల చేస్తారు. తద్వారా ఫలదీ కరణ పూర్తిగా జరుగుటకు సహాయపడుతుంది. రెండవ సంవత్సరం నుండి మూడు సంవత్సరం వయసుగల ఆయిల్ పామ్ తోటల్లోనే వీవిల్స్‌ను విడుదల చేయాల్సి ఉంటుంది. ఆయిల్ పామ్ 36 నెలలు నిండిన తర్వాత కోత కోసం తోటల్లో వీవీ వీల్స్ ఉంచుకోవాలి. 30 నెలల వయసు వరకు మగ గెల, ఆడ గెలలను తీసివేయాలి. వీవీల్స్ ను ఉదయం పూట మాత్రమే తోటల్లో విడుదల చేస్తే పరపరాగ సంపర్కం జరిగి గెలలు మంచిగా తయారవుతాయి. కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నుండి వీవీల్స్‌ను సేకరించి మొగుళ్లపల్లి మం డలం రంగాపురం గ్రామానికి చెందిన పోలినేని రాజేశ్వరరావు, చిట్యాల మండలం రామచంద్రా పూర్ గ్రామానికి చెందిన ఆకుల సమ్మయ్య, రేగొండ మండలం రేపాక గ్రామానికి చెందిన బొంద్యాలుకు మూడవ సంవత్సరం రైతుల ఆయిల్ పామ్ తోటల్లో వి వీల్స్ ను విడుదల చేశారు. ఇతర రైతుల పామాయిల్‌సాగులోనూ వీవీల్స్ విడుదలకు వ్యవసాయ అధికారులు కృషి చేస్తున్నారు. ఇదే విషయం ఉద్యానవన శాఖ జిల్లా అధికారి డి సంజీవరావును కోరగా కాగా, ఆయిల్ పామ్ సాగుపై రైతులు జాగ్రత్తలు పాటించాలని వీవీల్స్ ఉపయోగించాలని సూచించారు.

విత్తనాల ఎంపికలో జరజాగ్రత్త ?

మొదలైన వానాకాలం పంట సీజన్

నవతెలంగాణ-మల్హర్‌రావు

వానాకాలం పంటల సాగు సీజన్ మొద లైంది. రైతులు ఎరువులు, విత్తనాలు సమకూర్చే పనిలో నిమగ్నమయ్యారు. దీంతో పలు విత్తన, పురుగుల మందుల కంపెనీల ప్రచారం ఊపం దుకుంది. ఈ సమయంలో రైతులు అప్రమ త్తంగా వ్యవహరించకపోతే నష్టపోయే అవకా శాలు లేకపోలేదు.

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలో గుర్తింపు పొందిన ఎరు వులు, విత్తనాల దుకాణాలు తాడిచెర్ల, కొయ్యూర్, మల్లారం, రుద్రారం, పెద్దతూండ్ల గ్రామాల్లో మొత్తం 28 ఉన్నాయి. అదేవిధంగా ప్రాథమిక సహకార సంఘం మండల కేంద్రమైన తాడి చెర్లలో ఉంది. అయితే వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి. బిల్లుపై నెంబర్,విత్తన రకం, కొనుగోలు తేదీ డీలర్ సంతకం,రైతు సం తకం ఉండేలా చూసుకోవాలి. గడువు దాటినా విత్తనాలు, మందుల ప్యాకెట్లు, చిరిగిన ప్యాకెట్లు, తెరిచిన డబ్బాలు కొనుగోలు చేయవద్దు. విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంట కాలం పూర్తియ్యేవరకు భద్రపరచాలి.



కల్తీలను గుర్తించడం ఇలా...

యూరియా,కాల్షియం, అమోనియం, నైట్రేట్ వంటి ఎరువులు గూలికల రూపంలో ఉంటాయి. ఎరువులు ఇసుక రేణువుల రూ పంలో, పొటాష్ సూపర్ పాస్ఫేట్ పొడి రూ పంలో ఉంటాయి. ఒక చెంచా యూరియా 5 మిల్లి లీటర్ల పరిశుభ్రమైన నీటిలో వేసి బాగా కలిపితే అడుగున మట్టి చేరితే కల్తీగా గుర్తిం చాలి. కొన్ని కాంప్లెక్స్ ఎరువులను ఇదే పద్దతిలో పరిక్షిస్తే ఇసుక రేణువులు వచ్చే అవకాశం ఉంది.ఇలా వస్తే కల్తీ ఎరువుగా గుర్తించాలి.

పురుగుల మందు ఎంపిక ఇలా...

వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకే పురుగు మందులు కొనుగోలు చేయాలి. లైసెన్స్ ఉన్న దుకణాల్లోనే కొనుగోలు చేయాలి. పురుగుల మందు డబ్బాలపై చక్రం ఆకారంలో పురుగు మందు స్థాయిని తెలిపే రంగులు ఉం టాయి. అత్యంత విషపూరితమైతే నీలం రంగు, స్వల్ప విషపూరితమైతే ఆకుపచ్చ రంగు గుర్తులు ఉంటాయి. పురుగుల మందులు రెండుమూడు రకాలు కలిపి వాడకూడదు. వాడిన డబ్బాలు, సీసాలు గుంతలో పూడ్చిపెట్టాలి.

గుర్తింపు పొందిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలి

రైతులు విత్తనాలను, ఎరువులను గుర్తింపు పొందిన డీలర్ల వద్దే కొనుగోలు చేయాలి. బిజీ2 విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి.బిజీ3 పేరుతో నకిలీ విత్తనాలు,నిషేధిత విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దు.

– ఏఓ సుధాకర్



పచ్చి రొట్ట విత్తనంతో...

రైతులకు ఎంతో మేలు

వ్యవసాయ అధికారి వీరాసింగ్




నవతెలంగాణ- మరిపెడ

పచ్చిరొట్ట విత్తనంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మరిపెడ వ్యవసాయ శాఖ అధికారి బి వీరాసింగ్ తెలిపారు. 'నవతెలంగాణ' వ్యవసాయ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. జూన్ 15 నుండి ఆగస్టు 15 వరకు వ్యవసాయ చెలకలల్లో చెడుగడ్డి ఉండటం వల్ల రైతులు దుక్కులు సాగు చేసినప్పుడు విపరీతమైన ఖర్చు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనం కింద జనుము, పిల్లి పెసర, జీలుగా లాంటి విత్తనాలు చల్లటం వల్ల రైతుకు లాభాలు ఉన్నాయన్నారు. మరిపెడ మండలంలో ఇప్పటివరకు 830మంది రైతులు 2వేల ఎకరాల్లో పచ్చిరొట్ట విత్తనాలు విత్తినట్టు తెలిపారు. రసాయనిక మందుల కంటే పచ్చిరొట్ట విత్తనం ద్వారా వచ్చిన ఎరువు దుక్కికి ఎంతో మేలు ఉంటుందన్నారు. దీనివల్ల చీడపీడలు రాకుండా ఉంటాయని, చిలకలు ఎక్కువ శాతం కలుపు మొలవకుండా, పంటకు తేమ శాతం ఎక్కువగా ఉంటుందని, 60 నుండి 70 రోజుల తర్వాత కల్టివేటర్ ద్వారా దిక్కుదున్నితే భూమిలో పచ్చి రొట్టె విత్తనం ఎరువుగా మారి రైతు పంట దిగుబడి రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. గత రెండు సంవత్సరాలకు ఇప్పటికీ రైతులలో చాలా చైతన్యం వచ్చిందని, భవిష్యత్తులో మరింత మంది రైతులు పచ్చిరొట్ట విత్తనాలు కొనుగోలు చేయడానికి ముందుకొచ్చి ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. అంతేగాక పెస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాపులలో రసాయనిక మందులు కొనుగోలు చేస్తున్న సందర్భంలో రైతులు తప్పకుండా బిల్లు రసీదులు తీసుకోవాలని, రైతుకు ఏమైనా నష్టం జరిగినప్పుడు కంపెనీకి తెలియజేయడానికి రైతుకు తప్పనిసరిగా రక్షణగా ఉంటాయని అన్నారు. వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకే మందులు కొనుగోలు చేయాలని రైతు సోదరులకు విజ్ఞప్తి చేశారు.

గుర్తింపు లేని షాపుల్లో విత్తనాలు

మందులు కొనుగోలు చేయొద్దు

ఫర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్
మరిపెడ మండల అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి




నవతెలంగాణ -మరిపెడ

గుర్తింపు లేని షాపులలో విత్తనాలు, మందులు రైతులు కొనుగోలు చేయవద్దని ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ మరిపెడ మండల అధ్యక్షులు కాలం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన 'నవ తెలంగాణ'తో మాట్లాడుతూ నిరుద్యోగులైన మేము ఉపాధి కోసం పెస్టిసైడ్స్ వ్యాపారాన్ని ఎంచుకున్నట్టు తెలిపారు. వ్యాపారంలో అనేక ఒడిదుడుకులను ఎదు ర్కొంటూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. సంవత్సరంలో 4 నెలలు నడిచే వ్యాపారంలో సీజన్ ప్రారంభం కాగానే ప్రభుత్వ అధికారులు ఫస్టిసైడ్స్ అండ్ ఫెర్టిలైజర్ షాపులపై తరచుగా దాడులు, తనిఖీలు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా అనేక సంవత్సరాలుగా రైతులకు సేవ చేస్తున్న డీలర్ల మనోభావాలు దెబ్బతినేవిధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం గుర్తిం చిన షాపులు మాత్రమే అనుమతి ఇవ్వాలని, రాజకీయ ప్రాబల్యంతో కొంతమంది వ్యాపారాలు ప్రారంభిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని సుమారు 48 షాపులు ఉండడం రైతులకు మారుమూల ప్రాంతంలో సైతం పెస్టిసైడ్స్ డీలర్లు సేవలందిస్తున్నారని తెలిపారు. దీని ద్వారా అనేక ఆర్థిక నష్టం భారమైన ప్రభుత్వ నియమాల ప్రకారం షాపులు నిర్వహించాల్సి వస్తుందని తెలిపారు. రైతు ఎక్కడ తీసుకున్న కచ్చితంగా బిల్లు రసీదులు తప్పకుండా తీసుకోవాలని, బిల్లులు, రసీదులు లేకుండా మందులు, విత్తనాలు అమ్మే వారి మాయమాటలు నమ్మి రైతులు మోసపోవద్దని రైతులకు కాలం శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలి

లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలి
మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు



నవతెలంగాణ-గార్ల

రైతులు ఏటా కచ్చితంగా పంట మార్పిడి విధానాన్ని అవలంభించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ప్రతీ ఏటా ఒకే రకమైన పంటలు వేయడం వల్ల పురుగులు, తెగుళ్ళు, బీజాలు భూమిలో నిల్వ ఉండి మరలా పంటలకు ఇదే విధంగా తెగుళ్ళు ఆశించే అవకాశం ఉందని అన్నారు. ఉదాహరణకు మిర్చి పంటలో వేరు కుళ్ళ, ఎండు తెగుళ్ళు వంటి రోగాలు రాకుండా పంటల మార్పిడి శ్రేయస్కరం అన్నారు. పంటల దిగుబడి ఆశించిన స్థాయిలో వచ్చి రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ప్రధాన పంటలకు ముందు పచ్చరొట్ట విత్తనాలు వేసుకొని 40-45 రోజుల వ్యవధిలో కలియదున్నుకోవడం వల్ల భూమిలో సేంద్రీయ కార్బన్ శాతం పెరిగి చీడపీడల నివారణ సాధ్యమవుతుందని, నేల నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. వెదజల్లే పద్ధతిలో వరి సాగు మేలు అని ఈ పద్ధతి ద్వారా 6- 7 వేల రూపాయల వరకు పెట్టుబడి ఆదా అవుతుందని అన్నారు. నాటు ఖర్చు, నారుమడి పెంపకం అవసరం ఉండదని చెప్పారు. వరి విత్తనాలు వేసే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని అన్నారు. కేజీ విత్తనానికి 3 గ్రాముల బావిస్టిన్‌తో కలిపి శుద్ధి చేసుకోవాలని సూచించారు. తద్వారా విత్తనాల ద్వారా వ్యాప్తి చెందే అగ్గి తెగుళ్ళు, ఆకు మచ్చ తెగుళ్ళు, పాము పొడ తెగుళ్ల వ్యాధులు విత్తనాల వలన వ్యాప్తి చెందకుండా ఉంటాయని, రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని చెప్పారు. జీలుగ విత్తనాలు వేసిన రైతులు వరిలో 45 రోజుల సమయంలో భూమిలో కలియ దున్నుకొని ఎకరానికి 3 బస్తాల చొప్పున సూపర్ పాస్పేట్ వేయడం వల్ల భూమి కి లాభం చేకూరుతుందని తెలిపారు. నాటు వేసే ముందు ఎకరానికి 20 కేజీల జింక్ సల్ఫైట్ ను వేయడం వల్ల జింక్ లోపాన్ని సమర్థవంతంగా నివారించవచ్చని అన్నారు. జింక్‌ను ఎట్టి పరిస్థితుల్లో కాంప్లెక్స్ ఎరువుల్లో వాడొద్దని ఆయన సూచించారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు

రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని, గ్రామాల్లో సంచరిస్తూ విత్తనాలు అమ్మ చూపిన అపరిచిత వ్యక్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని రైతులకు సూచించారు. విత్తన దుకాణ యజమానులు వ్యవసాయశాఖ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం ఇసున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మూస పద్ధతి లో పంటలు వేసే విధానాన్ని అవలంభించకుండ అయిల్‌పామ్ సాగు చేస్తే లాభాదాయకంగా ఉంటుందని అన్నారు. అయిల్ పామ్ వేయాల్సిన రైతులు ఉద్యానవన, వ్యవసాయ శాఖలను సంప్రదించాలని సూచించారు. వర్షాకాలంలో పంటలకు అవసరమైన ఎరువులు, సోసైటీ, మన గ్రోమోర్,ఆగ్రోస్ మరియు ప్రయివేట్ డీలర్‌ల వద్ద అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రసాయన ఎరువులు మోతాదుకు మించి వినియోగించొద్దని సూచించారు. అనుమతులు లేని ఎరువులు, పురుగు మందులు ఇతర రాష్ట్రాలకు వెళ్ళి తెచ్చుకోవడం వల్ల మోస పోయే అవకాశం ఉందని సూచించారు. వరి, మిరప విత్తనాలు వేసుకునే రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు,సలహాలు తీసుకోవాలని రామారావు కోరారు.

వ్యవసాయం మరింత పిరం

తగ్గిన పశు సంపద గుంటుకు తొలెందుకు పెరిగిన కాడెడ్ల అద్దె ధర



నవతెలంగాణ-మల్హర్‌రావు

వ్యవసాయ పనులు చేపట్టాలంటే రైతు నేస్తాలైన కాడెడ్లు తప్పనిసరి.కానీ వాటి పోషణ భారంగా మారడంతో రైతన్నలు క్రమంగా వాటిని దూరం చేసుకుంటున్నారు. తొందరగా పనులు అవుతాయంటూ యంత్రాలతో సాగు పనులు ముమ్మరం చేస్తున్నారు. ట్రాక్టర్లతో వేసవికాలంలో మాత్రమే దుక్కులు దున్నడం, రోటవేటర్ వేయడం పత్తిని విత్తుకునేందుకు సాలు ఏర్పాటు చేసుకోవడం తదితర పనులను చేస్తున్నారు. కానీ పత్తిలో కలుపు తీసేందుకు గుంటు కను తోలాలంటే కాడెడ్లు కావలసిందే. అలాంటి ఎడ్లు ఇప్పుడు చాలా పిరంగా మారాయి. ఒకప్పుడు ప్రతి రైతు వద్ద పశు సంపద చాలా ఉండేది. రానురాను ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై, చిన్న కుటుంబాలు ఏర్పడడం చదువు పేరుతో పిల్లలను ఇతర ప్రాంతాల్లో ఉంచుతున్నారు. ప్రస్తుతం భార్య,భర్త మాత్రమే సాగు పనుల్లో ఉండటం వలన పశుపోషణ కష్టంగా, భారంగా మారింది. దీంతో కాడెడ్ల కొరత ఏర్పడింది.



కొనడం సరే... సాకడమే...

వర్షాకాలంలో పత్తిలో గుంటుక తొలెం దుకు ఎడ్లు అవసరం కావడంతో రోజువారీ అద్దె అమాంతం పెరిగిపోయింది. ఎకరాకు రూ.1,000 ఇస్తే కానీ గుంటుక కొట్టే ప్రసక్తి లేదు. దీనికి తోడు సాగు పెట్టుబడులు పెరిగి పోతున్నాయి. ఎడ్ల వినియోగం తప్పని సరి కావడంతో అవి కలిగిన రైతులకు ఆదాయం దండిగానే వస్తుంది. రెండు నెలలపాటు గిరాకీ ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. రూ.1లక్షకు పైగా వెచ్చిస్తే రెండు ఎడ్లు రాని పరిస్థితులు ఉన్నాయని రైతులు తెలిపారు. వాటిని కొనడం ఇబ్బంది లేదు పోషనే ఖరీదుగా మారిందంటున్నారు.



నాలుగుసార్లు తోలాలి : రైతు మల్లయ్య

పత్తి సాగులో కనీసం మూడు నుంచి నాలుగు సార్లు గుంటుకను తోలాలి. ఎకరాకు రూ.వెయ్యి అద్దె చెల్లించాల్సి వస్తోంది. రెండు నెలలు మాత్రమే గిరాకీ ఉంటుంది. వేసవిలో పూర్తిగా ట్రాక్టర్ల ద్వారానే దిక్కులు దున్నడం, రోటవేటర్ వేయడం,పత్తిని విత్తేందుకు సాలులు వేసుకుంటాం.

రూ.1.30 లక్షలతో ఎడ్లు : రైతు దుర్గయ్య.

నాకు మూడెకరాల భూమి ఉంది.మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి పంట సాగు చేస్తున్న ఎడ్లు తప్పనిసరి కావడంతో రూ.1.30 లక్షలు వెచ్చించి జత కొనుగోలు చేశాను. నా వ్యవసాయ పనులతోపాటు అద్దె రూపేణా ఇతరులకు గుంటుక తోలుతుంటా.


తెలంగాణ ఆగ్రోస్
రైతు సేవా కేంద్రం
ఇ.నెం.27-4-73, హసన్‌పర్తి, హనుమకొండ
మా వద్ద సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మరియు వ్యవసాయ పనిముట్లు లభించును
మా ప్రత్యేకత: క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు సూచనలు ఇవ్వబడును.
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ బండి సందీప్
సెల్: 8328168493, 9491598207



ధనలక్ష్మీ ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్
ఇ.నెం.27-14-417, మెయిన్‌రోడ్, హసన్‌పర్తి
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
మా వద్ద అన్ని రకముల విత్తనములు, పురుగుల మందులు & ఎరువులు లభించును
సెల్: 9000286848,9866006045


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
సెల్: 9849985746
వాసవి
ఫర్టిలైజర్స్
24-14-418, స్టేట్‌బ్యాంక్ దగ్గర, హసన్‌పర్తి


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ యం. రాజు
సెల్: 9154710020, 9182405529
హనుమాన్ ట్రేడర్స్
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
మా వద్ద: అన్ని రకముల విత్తనాలు పురుగుమందులు మరియు విత్తనాలు లభించును
ఇ.నెం.8-253, గ్రా॥మం॥ఆత్మకూర్, జి॥హనుమకొండ


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
S.V అగ్రిమాల్
ఆలేర్ రోడ్, బచ్చన్నపేట
మా వద్ద అన్ని రకముల విత్తనములు, పురుగు మందులు మరియు ఎరువులు లభించును
ప్రొ॥ తిరుపతి రెడ్డి
సెల్: 9640990441


వర్షాలు విరివిగా కురవాలి.
రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడి పొందండి.
ఎరువులు, విత్తనాలు లైసెన్స్ పొందిన డీలర్ వద్దనే కొనండి.
సేంద్రీయ ఎరువులు వాడండి. భూసారాన్ని పెంచండి...
నవతెలంగాణ అభిమాని
ఊరుగొండ, మం॥ దామెర


వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడి పొందండి.
ఎరువులు, విత్తనాలు లైసెన్స్ పొందిన డీలర్ వద్దనే కొనండి.
సేంద్రీయ ఎరువులు వాడండి. భూసారాన్ని పెంచండి...
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
డెంగు శ్రీనివాస్
మండల వ్యవసాయ శాఖ అధికారి
మం॥ దామెర, జిల్లా॥ హనుమకొండ


వర్షాలు విరివిగా కురవాలి.
రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
లక్నవరం అగ్రిమాల్
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
వర్షాలు విరివిగా కురవాలి...
రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
నియంత్రిత వ్యవసాయ సాగు చేసి మద్దతు ధర పొందండి
సేంద్రీయ ఎరువులు వాడండి. భూసారాన్ని పెంచండి...
ఇ.నెం.5-78/ఎ, మొద్దులగూడెం రోడ్, పస్రా, మం॥ గోవిందరావుపేట, జి॥ ములుగు



వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
శ్రీ లక్ష్మి నరసింహ
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
హోండా షోరూం పక్కన, మెయిన్‌రోడ్ ఆకులవారి ఘణపురం, ఏటూరునాగారం, జి॥ములుగు
ప్రొ॥ యం. నగేష్
సెల్: 9490112832
9100668503
మా వద్ద ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనములు లభించును


వర్షాలు విరివిగా కురవాలి...
రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
నియంత్రిత వ్యవసాయ సాగు చేసి మద్దతు ధర పొందండి
సేంద్రీయ ఎరువులు వాడండి. భూసారాన్ని పెంచండి...
రైతు సోదరులకు శుభాకాంక్షలు
రావుల వేణుగోపాల్
మండల వ్యవసాయ శాఖ అధికారి
మం॥ ఏటూరునాగారం, జిల్లా॥ ములుగు



వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ పల్లా రఘు
సెల్: 9490446294
సత్య ట్రేడర్స్
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
గ్రా॥ ఆకులవారి గణపురం, మం॥ఏటూర్‌నాగారం
జి॥ ములుగు


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ నాంపల్లి కృష్ణ
సెల్: 7095989646
శ్రీ క్రిష్ణ ట్రేడర్స్
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
ఇ.నెం. 12-203/1, మెయిన్‌రోడ్,
గ్రా॥మం॥ ఏటూరునాగారం, జి॥ ములుగు


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ శివనాత్రి శ్రీనివాస్
సెల్: 9949892542
శ్రీ శ్రీనివాస
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
ఎరువులు, చీడ పురుగుల మందుల దుకాణం
మం॥ నల్లబెల్లి, జి॥ వరంగల్


రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ. పుట్ట శ్రీనివాస్
శ్రీ రాజరాజేశ్వరి ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్
అంబట్‌పల్లి


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ. వెన్నపరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి
రాజరాజేశ్వరి ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్
మం॥ మహదేవపూర్, జి॥ జయశంకర్


రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ పామ బాలనాగేందర్
సాయి ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్
సూరారం, మం॥ మహదేవ్‌పూర్


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ పంచిక సందీప్
సందీప్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
గ్రా॥రాపల్లికోట, మం॥మహదేవ్‌పూర్


రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ. గోనె కృష్ణారావు
శ్రీ లక్ష్మి ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్
అంబట్‌పల్లి

కౌలు రైతులకు రుణార్హత కార్డులు, రైతు భరోసా ఇవ్వాలి

రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్



నవతెలంగాణ-జనగామ

కౌలు రైతులకు రుణార్హత కార్డులు, రైతు భరోసా ఇవ్వాలని తెలంగాణా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకుల సర్వే ప్రకారం 24లక్షల మంది కౌలు రైతులు 35 లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో కౌలు రైతులకు 'రుణ అర్హత కార్డు' ఇచ్చారన్నారు. కానీ రుణాలు మాత్రం రూ.23 కోట్లకు మించలేదు అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి వారిని ఆదుకోవాలని కోరారు. కౌలు రైతులకు పంటరుణాలు, పంటల భీమా, ప్రభుత్వ పథకాలు(సబ్సిడీ), ప్రకతి వైపరాత్యాల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశంలో రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నా వాటిని అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు.










































కూరగాయల సాగుకు సబ్సిడీల ఎత్తివేత



- వార్షిక ప్రణాళికలో తీవ్ర జాప్యం
- కరువైన ప్రభుత్వ ప్రోత్సాహం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కూరగాయల సాగుకు సంబంధించి వానాకాలం సీజన్‌లో విడుదల చేయాల్సిన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం నేటికీ విడుదల చేయలేదు. ప్రతియేటా ఏప్రిల్, మే మసాల్లోనే ప్రణాళికను విడుదల చేసి ఆయా జిల్లాల్లో ప్రజల అవసరాల మేరకు సాగుపెంపును ఖరారు చేయాల్సి వుండగా, జూలై మాసంలో వార్షిక ప్రణాళికను విడుదల చేశారు. 2020-21 నుండి కాయగూరలు, ఆకుకూరల సాగుకు సబ్సిడీలను ఎత్తివేశారు. దీంతో ఈ పంటలు పండించే రైతాంగానికి సహకారం కరువైంది. విత్తనాల సబ్సిడీతోపాటు డ్రిప్, పందిళ్ల, ట్రెల్లీస్, ప్లాస్టిక్ క్రేట్స్‌కు సంబంధించి గతంలో 50 శాతం సబ్సిడీని రైతులకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చేది.గత నాలుగైదేండ్లుగా ఈ సబ్సిడీలను ఎత్తివేయడంతో ఉద్యాన వన శాఖాధికారుల వద్దకు రైతులు రావాల్సిన పరిస్థితి లేకుండాపోయింది. రియల్‌ఎస్టేట్ వ్యాపారం పెరుగుతుండడంతో కాయగూరలు, ఆకుకూరల సాగు తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ నగరం పరిసర గ్రామాల్లో పెద్దఎత్తున కాయగూరలు, ఆకు కూరలు సాగయ్యేవి. భూముల ధరలకు రెక్కలు రావడంతో ఈ పంటలు సాగయ్యే భూములన్నీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోతున్నాయి. కూరగాయలు, ఆకుకూరల్లో 90 శాతం నీరు వుంటుంది. దీంతో వాటిని ఏరోజుకారోజు అమ్మాల్సిందే.. లేదంటే అవి దెబ్బతింటాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధానంగా వరంగల్, హన్మకొండ నగర పరిసర ప్రాంతాల్లో కాయగూరలు, ఆకుకూరల సాగు అధికంగా జరుగుతుంది. ఖిలావరంగల్, దామెర, వరంగల్, ఐనవోలు, గీసుగొండ, సంగెం, ఆత్మకూరు మండలాల్లో ఎక్కువగా కాయకూరలు పండిస్తారు. ఇక్కడ పండించే ఆకుకూరలు, కాయగూరలే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సరఫరా అవుతాయి. కాయగూరలు, ఆకుకూరల సాగుపై వాస్తవ గణాంకాలు ఉద్యాన శాఖ వద్దగాని, వ్యవసాయ శాఖ వద్దగాని సరిగ్గా లేవన్నది బహిరంగ రహస్యమే. ఉద్యాన శాఖ పరిధిలో వున్న గణాంకాలకు అదనంగా 75శాతం సాగు జరుగుతుందన్న అంచనాలున్నాయని ఆశాఖాధికారులు చెబుతున్నారు.

కాకి లెక్కలే..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులు ఎన్ని ఎకరాల్లో కాయగూరలు, ఆకుకూరలను సాగు చేస్తున్నారో వాస్తవ లెక్కలు అధికారుల వద్ద లేకపోవడం గమనార్హం. ప్రస్తుతం కాకి లెక్కలతోనే అధికారులు కాలయాపన చేస్తున్నారు. అరకొర అధికారులు, సిబ్బంది, మార్కెట్‌లపై పూర్తిస్థాయి నియంత్రణ కొరవడడమే దీనికి కారణం. ఉద్యాన శాఖ, మార్కెటింగ్ శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో సాగు వివరాలు నమోదు కావడం లేదు. వరంగల్ జిల్లాలో వానాకాలం, ఎండాకాలం సీజన్‌లో కలిపి 3,899 ఎకరాల్లో కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. వానాకాలంలో 1,823 ఎకరాలు, 2,075 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఈ జిల్లాలో వరంగల్, ఖిలా వరంగల్, ఐనవోలు, సంగెం, గీసుగొండ మండలాల్లో రైతులు కాయగూరలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు. హన్మకొండ జిల్లాలో వానాకాలం, ఎండాకాలం కలిసి 1,612 ఎకరాల్లో కాయగూరలు, ఆకుకూరలను సాగు చేస్తున్నారు.

అరకొర అధికారులు, సిబ్బందితో అవస్థలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మార్కెట్‌లలోనూ కూరగాయలు, ఆకుకూరల అమ్మకాలు, కొనుగోళ్ల లావాదేవీలపై సరైన లెక్కలు లేవు. వరంగల్ నగరంలో లక్ష్మీపురం కూరగాయల మార్కెట్, హన్మకొండలోని రైతుబజార్‌లలో తప్పా కూరగాయలు, ఆకుకూరల రాబడులు, లావాదేవీలు ఎక్కడా నమోదు కావడం లేదు. కాజీపేట జూబ్లీ మార్కెట్, డీజిల్ కాలనీలో ప్రధాన రహదారిపై కూరగాయల మార్కెట్, హన్మకొండ బాలసముద్రం కూరగాయల మార్కెట్, వరంగల్ గిర్మాజీపేట మార్కెట్, వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి, వరంగల్ చౌరస్తాలో కూరగాయల మార్కెట్‌లో జరిగే క్రమవిక్రయాలను నమోదు చేసే నాధుడే లేరు.

సబ్సిడీల ఎత్తివేతతో సాగులో తగ్గుముఖం

కూరగాయలు, ఆకుకూరల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదు. 2020-21లో సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసింది. దీంతో కాయగూరలు, ఆకుకూరలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వ తోడ్పాటు కరువైంది. కూరగాయలు, ఆకుకూరల విత్తనాలపై గతంలో 50 శాతం సబ్సిడీ ఇచ్చేవారు. గత ఐదారేండ్లుగా ఈ విత్తనాల సబ్సిడీని ఎత్తివేశారు. డ్రిప్ ఇరిగేషన్‌పై ఇచ్చే సబ్సిడీని కూడా ఎత్తివేశారు. పందిళ్ల సాగు చేసే రైతాంగానికి ప్రతి ఎకరాకు 1 లక్షల సబ్సిడీ ఇచ్చేవారు.

ఈ సబ్సిడీని కూడా ఎత్తేశారు. టమాట తోటల్లో ఏర్పాటు చేసే ట్రెల్లీస్‌పై 1 ఎకరానికి రూ.15 వేలు సబ్సిడీ గతంలో ఇచ్చేవారు. దీన్ని కూడా విరమించుకున్నారు. ప్లాస్టిక్ క్రేట్స్ 50 శాతం సబ్సిడీని ఇచ్చేవారు. ఇది కూడా ఇప్పుడు అమలులో లేదు.

ఆయిల్ ఫామ్ సాగు ఆర్థికాభివృద్ధికి దోహదం



- ఆయిల్ ఫామ్ లో అంతర్ పంటలకు ప్రాధాన్యత
- వెదజల్లే పద్ధతి రైతుకు మేలు
- పాలకుర్తి డివిజన్ ఏడీఏ అజ్మీర పరశురాంనాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

ఆయిల్‌ఫామ్ సాగు రైతుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని పాలకుర్తి డివిజన్ వ్యవసాయశాఖ సహాయసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ రైతులకు సూచించారు. మంగళవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు అనేక లాభాలు ఉంటాయని తెలిపారు. ఆయిల్‌ఫామ్‌సాగులో అంతర్ పంటలను వేసుకుని మరింత లాభాలను అర్జించవచ్చని తెలిపారు. మూడున్నర సంవత్సరాలకు ఆయిల్‌ఫామ్ పంట చేతికి వస్తుందని, ఎకరాకు రూ.1లక్ష నుండి రూ.1.50 లక్షల వరకు ప్రతి ఏడాది ఆదాయం ఉంటుందన్నారు. ఆయిల్ పంటను కాపాడేందుకు ప్రభుత్వమే డ్రిప్పు సౌ కర్యంతో పాటు మొక్కలను రైతులకు సబ్సిడీపై అందజేస్తుందని తెలిపారు. వరిసాగులో రైతులు వెదజల్లే పద్ధతిని అవలంబించాలని సూచించారు. నాటుపెట్టడం పెంచకుండా ఉంచడం తోపాటు కూలీల కొరతను నివారించేందుకు ఎకరాకు రూ.7వేల నుండి రూ.10వేల వరకు రైతులకు ఖర్చు మిగులుతుందని వివరించారు. వరివెదజల్లే పద్ధతితో పంటదిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు. సేంద్రియ సాగు పద్ధతి విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహి స్తుందని తెలిపారు. పత్తి పంటతో పాటు ఇతర పంటలను నివారించేం దుకు ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుందని నువ్వులు ఇతర పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. భూసారాన్ని పెంచేందుకు పచ్చి రొట్టె విధానాన్ని ప్రతిరైతు అవలంబించాలన్నారు. రసాయన ఎరువులను అరికట్టేందుకు రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సేంద్రీయ సాగు విధానంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు.

డ్రమ్ సీడర్‌తో అధిక లాభాలు.. పెట్టుబడి తక్కువ, దిగుబడి ఎక్కువ



నవతెలంగాణ-పెద్దవంగర

రైతులు వ్యవసాయసాగులో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నూతన పద్ధతులను అవ లంభిస్తున్నారు. కూలీలకొరత, సాగుపెట్టుబడి తగ్గించడంపై అన్నదాతలు దృష్టి సారించారు. అందులో భాగంగానే వ్యవసాయ సాగులో డ్రమ్‌సీడర్ విధానంతో వరివిత్తుపద్ధతిని అమలు చేస్తు న్నారు. రోజురోజుకూ పెరుగుతున్న టెక్నాలజీతో రైతులు కూడా యంత్రీ కరణ వై పు అడుగులు వేస్తున్నారు.

డ్రమ్ సీడర్ సాగు విధానం

డ్రమ్ సీడర్ పద్ధతిలో సాగు చేయాలంటే భూమిని నెలపాటు చదును చేయడం ముఖ్యం. ఎత్తు పల్లాలు లేకుండా చూసుకోవాలి. విత్తనం విత్తే సమయంలో పొలం మడుల్లో నీరు నిలువ ఉండకూడదు. ఇసుక నేలలైతే చదును చేసిన రోజే విత్తనం విత్తుకోవాల్సి ఉంటుంది. బురద నేలల్లో ఒక రోజు తర్వాత విత్తుకోవచ్చు. డ్రమ్‌సీడర్ పద్ధతిలో ఎకరాకు10-15 కిలోల విత్తనం అవసరం ఉంటుంది. ఇందుకు వేరు గట్టిగా ఉండి, పడిపోని రకాలు ఎంచుకోవడం ముఖ్యం. ఎంచుకున్న విత్తనంలో కార్బండైజం కలిపి 12 గంటలు నానబెట్టాలి. అనంతరం విత్తనం సంచుల్లో ఉంచి ముడికట్టి 24 గంటలు ఉంచాలి. వరి విత్తనం ముక్కు పగిలిన గింజలను డ్రమ్ సీడర్‌లో నింపాలి. ఈ పరికరాన్ని తాడుతో లాగితే 8 వరుసల్లో 20-30 సెంటిమీటర్ల దూరంలో రంధ్రాల నుంచి విత్తనాలు పొలంలో పడుతాయి.


డ్రమ్ సీడర్ పై అవగాహన కల్పిస్తున్నాం..

డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా ఎకరాకు 8 నుంచి 10 కిలోల విత్తనాలు, పంట కాలంలో 20 నుంచి 30 రోజుల ముందే పంట చేతికి వస్తుంది. డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా సాగు చేస్తే ఎకరాకు 10బస్తాల ధాన్యం దిగుబడి ఎక్కువ వస్తుంది. డ్రమ్ సీడర్ ద్వారా వరిసాగుపైఅవగాహన కల్పిస్తున్నాం.

ఉత్తమ పంటల దిగుబడికి మూలకేంద్రం రైతు ఆగ్రోస్

- వ్యాపార నిర్వాహకులు కొమురవెల్లి వెంకటేశ్వర్లు





నవతెలంగాణ-పరకాల

రైతులు పండించే పంటలకు అధిక దిగుబడి ఇచ్చే విధంగా ప్రోత్సహిస్తూ సహకారాన్ని అందించడమే రైతు అభివృద్ధి ధ్యేయంగా ఉంటున్న ఏకైక విత్తనాల, ఎరువుల వ్యాపార సంస్థ రైతు ఆగ్రోస్ సేవాకేంద్రం పరకాల అని విత్తనాల వ్యాపార నిర్వహకులు కొమురవెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. రైతులు పండించే పంటలకు అధిక దిగుబడి ఇచ్చే సాగుపద్ధతిలో మెలకువల అవగాహనతోపాటు ఆయా విత్తనాల కంపెనీల నుండి మొక్కజొన్న, పత్తి, మిర్చి, వరి, కూరగాయల విత్తనాలను అందుబాటులో ఉంచి రైతుల సౌభాగ్యం కొరకు అతి తక్కువ ధరలో అందిస్తూ వారి అభివద్ధికి ఎల్లవేళలా తోడుపాటును అందించడం జరుగుతుంది. మిర్చి ,మొక్కజొన్న విత్తనాలపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో రైతులు పండించే పంటలపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి రసాయనాల వాడకం, ఎరువుల వాడకం గురించి వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ సలహాలను రైతులు పాటించి అధిక దిగుబడిని ఇచ్చే విధంగా రైతులకు ఎలవేళలా అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుంది. అదేవిధంగా వర్షాకాలంలో వర్షాలు ఆలస్యమైతే ఏ ఏ పంటలు పండిస్తే దిగుబడి వస్తుందో వాటికి అనుగుణంగా వానాకాలం పంటల సాగుకు అనువైన విత్తనాలను రైతులకు అందించి వారి శ్రేయస్సుకొరకు కృషి చేయడం జరుగుతుంది. మొక్కజొన్నను వర్షాధారంగా దీర్ఘకాలిక, మధ్య కాలిక రకాలను జూలై 15 వరకు, స్వల్పకాలిక రకాల జులై చివరి వరకు విత్తనాలను విత్తుకోవచ్చు. విత్తనాలను విత్తన శుద్ధి 10 గ్రాముల ట్రైకోడెర్మాతో శుద్ధి చేస్తే వైరస్ తెగలు సోకే అవకాశం ఉండదు. ఒకవేళ వైరస్ సోకే ప్రాంతాల్లో రెండు మిల్లీ లీటర్ల ఏమిడో క్లో ఫ్రీడ్ 7 మిల్లి లీటర్ల నీటితో కలిపి ఒక కిలో విత్తనానికి పట్టించాలన్నారు. మొక్కజొన్న విత్తనాన్ని పొలంలో 5 సెంటీమీటర్ల కంటే ఎక్కువ లోతులో వేయవద్దు. అలాగే కందిలో ఎంఆర్జి 1044 , ఐసిపిఎల్ 871 19 ఆర్జీఇ 93 రకాలను జూలై 31వరకు విత్తనాలు వేయవచ్చు. మినుము, పెసర పంటలను జూలై 15 వరకు విత్తుకోవ చ్చు, పెసర ఎకరానికి 6 నుండి 7 కిలోలు, మినుము 8 కిలోల విత్తనం అవసరం ఉంటుంది. మినుము 75 రోజుల్లో పంట వస్తుంది. ఆ విధంగా రైతులు వ్యవసాయ వర్ష ఆధారిత పంటలకు మొగ్గు చూపే విధంగా పంటలు వేయాలని, పూల తోటలను పండించేందుకు సైతం అందుబాటులో ఉండే విధంగా విత్తనాలను అమ్మేందుకు ఎప్పుడు రైతుల పక్షపాతిగా ముందుంటామని, రైతుల ప్రతి అవసరాన్ని నేరుగా కలిసి వారి అభివృద్ధికి కృషి చేయడమే మీ రైతు ఆగ్రోస్ సేవా కేంద్రం పరకాల.

మొక్కల పెరుగుదలకు సేంద్రియ సాగు విధానం కీలకం

ఏటూరునాగారం ఏడీఏ నరెడ్ల శ్రీధర్



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

రసాయనిక ఎరువులతో భూసారం కోల్పోతున్న భూములకు తిరిగి కొత్త జీవితాన్ని ఇవ్వడానికి రైతులకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నూతన పద్ధతుల ద్వారా పలు సూచనలు సలహాలు చేస్తున్నట్లు ఏటూరునాగారం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నరెడ్ల శ్రీధర్ తెలిపారు. 'నవతెలంగాణ' పత్రిక ద్వారా వెలువడుతున్న ఏరువాక ప్రత్యేక సంచిక గురించి ఏడి శ్రీధర్ తన మాటల్లో గతంలో అనగా 50 సంవత్సరాల క్రితం రైతులు వారి పశువుల ఎరువును,సేంద్రియ పదార్థాలను వాడి సారవంతమైన భూములుగా చేసుకొని మంచిదిగుబడి, నాణ్యతగల పంటలను పండించుకునేవారు. అలాంటి తిండి తిన్న వారికి ఎలాంటి రోగాలు ఉండేవి కావు. కానీ కొంతకాలం నుండి రైతులు రసాయన ఎరువుల కు అలవాటుపడి వాటిని విరివిగా ఉపయోగించడం ద్వారా భూములు వాటికున్న బలాన్ని కోల్పోయి చౌడు, నిస్సారంగా తయారవుతున్నాయి. వీటివల్ల పంటలను చీడపీడలు ఎక్కువగా ఆశించి అధిక పెట్టుబడి పెట్టడం తో పాటు దానికి తగ్గ దిగుబడి రావడం లేదు. దీంతో సరైన ఆదాయం రాక రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారు.

రైతులు తిరిగి నిలదొక్కుకోవడానికి పంట మార్పిడి,సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయడానికి రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా రైతులను సమావేశ పరిచి నూతన సాగువిధానాలను అవగాహన పరుస్తున్నాము. ఏటూరునాగారం డివిజన్ నందుఈ వర్షాకాలంలో సేంద్రియ ఎరువుల్లో భాగంగా పచ్చిరొట్టతో పాటు జీలుగ, పిల్లి పెసరలను 60 శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేశాము. ఏటూరునాగారం మంగపేట గోవిందరావుపేట వెంకటాపురం వాజేడు మండలాల్లోని రైతులకు సుమారుగా 828 క్వింటాళ్లను పంపిణీ చేశాము. రైతులు మూస పద్ధతి లో ప్రతి సంవత్సరం ఒకే పంటలు కాకుండా డిమాండ్ అధికంగా ఉన్న పంటలను సాగు చేయాలి. అనగా వ్యవసాయం కూడా వ్యాపారం లా భావించి చేస్తే లాభలను పొందవచ్చు. నూతన పద్ధతుల ద్వారా పంటలు సాగు చేసే విధానాన్ని ఎంచుకోవాలన్నారు. శాస్త్రీయ సాగు విధానంపై పట్టు పెంచుకోవాలన్నారు. పంటమార్పిడిపై అవగాహన పెంచుకోవాలన్నారు.

నూతనంగా ఆయిల్‌ఫాంసాగుచాలా ప్రదేశాల్లో రైతులు అవలంబిస్తున్నారు. ఏటూరునాగారం మండలంలో 95 ఎకరాలు, గోవిందరావుపేట మండలంలో 261ఎకరాలు, తాడువాయిలో40 ఎకరాలు, వెంకటాపురంలో 152 ఎకరాలు, వాజేడు లో 152 ఎకరాలు మేర ఆయిల్ పామ్ సాగవుతుంది.పంట మార్పిడి వల్ల భూసారం కూడా పెంచుకోవచ్చు అన్నారు. కష్టానికి తగ్గ ఫలితం కూడా ఉంటుందన్నారు. కన్నాయిగూడెం మండలంలో నితిఆయోగ్ చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం ద్వారా మట్టి పరీక్షలు చేయడం జరుగుతుంద న్నారు .దీనిలో భాగంగా మండలం లోని గ్రామాలలో మట్టి నమూనాలు సేకరించి వారికి ఫలితాలు అందజేయడం జరుగుతుంది.ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు రైతుబంధు రైతు బీమా ల పై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం అమలు చేయబోయే పంటల బీమా ఫసల్ బీమా యోజన పై వ్యవసాయ విస్తరణ అధికారులచే పంట నమోదు చేయడం జరుగుతుందన్నారు.

పంట వేసిన రైతులందరు విధిగా ఏఈఓ లచే తమ పంటలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

సహకారం బహుదూరం

నవ తెలంగాణ-మల్హర్‌రావు

వ్యవసాయమే జీవనోపాధిగా ఎంచుకున్న రైతులకు గత ప్రభు త్వం లో సహకారం కొరవడింది. సాగు పరికరాలు,యంత్రాలపై రాయితీ ఎత్తివేయడంతో చిన్న, సన్నకారు రైతులకు కష్టతరంగా మారింది. వెన్నంటి ఉండే సహకార సంఘాల ప్రోత్సాహం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.రాయితీపై సరఫరా చేసే సాగు సామగ్రి తదితరాల కోసం ఐదేళ్లుగా ఎదురుచూపులే మిగిలాయంటున్నారు.ఏటా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా సబ్సిడీపై అందజేసే యంత్రాలు, యంత్ర పరికరాలు,ఎరువులు,విత్తనాల ఊసే లేకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.కనీసం కొత్త ప్రభుత్వమైనా తమవైపు చూడాలని, సహకారం అందించాలని కోరుతున్నారు. మండలంలో 9,851 మంది రైతులున్నారు.వర్షాకాలంలో 22,500 ఎకరాల్లో వరి, మిర్చి,పత్తి తోపాటు వివిధ రకాల పంటలు సాగు చేస్తుంటారు. కాగా సాగుకు సంబంధించిన సహకారంపై ఇప్పటికి ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో మండల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక ఇదివరకు సహకార సంఘాలు సాగు పద్ధతులు,అవసరమైన యాంత్రపరికరాలు,నాణ్యమైన విత్తనాలు,ఎరువులు సబ్సిడీపై తదితరాల్లో రైతులకు అండగా ఉండేవి. కానీ సొసైటీలు అవేవి ఇవ్వడం లేదు. వాటిపై ప్రభుత్వం రాయితీ ఎత్తివేసింది. దీంతో మండల పరిధి లోని రైతులు తమకు అవసరమైన విత్తనాలు,ఎరువులు, పురుగు మందుల కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్నారు.

శభాష్... లావణ్య..!





- ప్రతిభకు అడ్డురాని పేదరికం
- టీజీపీఎస్‌సీ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంక్
- ములుగు జిల్లా హార్టికల్చర్ అధికారిగా నియామకం

నవతెలంగాణ-వెంకటాపురం

ఆ యువతి సంకల్పబలంముందు పేదరికం చిన్న పోయింది. ముగ్గురు అమ్మాయిలు పెద్దమ్మాయికి పెళ్లి చేయాలంటూ తన తండ్రికి బంధువులు ఉచిత సలహాలు ఇచ్చారు. తండ్రి మాత్రం తన కూతుర్లను ఉన్నతస్థితిలో చూడాలని ఆశించాడు. కన్నవారి కలలను సహకారం చేయాలని దఢ సంకల్పంతో లావణ్య అడుగులు వేసింది. లావణ్య సంకల్పం ముందు ప్రభుత్వ ఉద్యోగం చిన్నది అయింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో 4వ ర్యాంక్ సాధించి. అవలీలగా ఉద్యానవన శాఖలో ఉద్యోగం సాధించింది.

కుటుంబ నేపథ్యం......

ములుగు జిల్లా వెంకటాపురం మండలం కు చెందిన కోపిరి సమ్మయ్య- నాగమణి దంపతులకు ముగ్గురు కూతుళ్లు. వాళ్లను ఉన్నత స్థాయిలో చూడాలని తండ్రి ఆశించాడు. తండ్రి ఆశయాలకు తగ్గట్టే ముగ్గురు కూతుళ్ల చదువుల్లో రాణిస్తున్నారు. తండ్రి ఆశించిన స్థానంలో నిలబడాలని దఢ సంకల్పంతో ఉన్న పెద్ద కుమార్తె లావణ్య ప్రభుత్వ ఉద్యోగం సాధించి తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చానని ఎంతో ఆనందంతో సగౌరవంగా చెబుతోంది.

సంకల్పం ముందు ఉద్యోగం చిన్నదయింది.....

తన సంకల్పం ముందు ప్రభుత్వ ఉద్యోగం చిన్నదైంది. కోపిరి లావణ్య ఒకటి నుంచి ఐదు తరగతి వరకు వెంకటాపురం మండల కేంద్రంలోని విశ్వ జ్యోతి పాఠశాలలో, 6 నుంచి 10 వరకు భద్రాచలం నవోదయ పాఠశాలలో, ఇంటర్మీడియట్ ఖమ్మం నవోదయ పాఠశాలలో, బీఎస్సీ హార్టికల్చర్ శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చర్ యూనివర్సిటీ, రాజేంద్రనగర్ హైదరాబాదులో పూర్తిచేసింది. ఇటీవల తెలంగాణ పబ్లిక్ కమిషన్ ద్వారా నిర్వహించిన పరీక్షల్లో 4 ర్యాంక్ సాధించింది. హార్టికల్చర్ జిల్లా ఉద్యోగిగా ఎంపికైంది. శిక్షణ పూర్తి చేసుకొని ఈనెల 7న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం అందుకుంది. 8న మహబూబాబాద్ జిల్లాలో విధుల్లోచేరి 9నుంచి ములుగుజిల్లాలో ఉద్యానవనశాఖలో విధులు నిర్వహిస్తుంది. ఏజెన్సీ నుంచి ప్రభుత్వ ఉద్యోగం పొందిన లావణ్య పలువురికి ఆదర్శంగా నిలిచింది. కష్టంగా కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను అందుకోవడం కష్టంకాదని అంటున్నారు లావణ్య.

వర్షాభావ పరిస్థితులకనుగుణంగా పంటలు వేసుకోవాలి

సాగువ్యయాన్ని తగ్గించుకోవాలి : మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులకు అనుగుణం గా రైతులు పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధి కారి పోరిక జైసింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అగ్రికల్చర్ స్పెషల్ సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఆలస్యంగా వర్షాలు ప్రారంభమైనందున ఈ పరిస్థితులకు తగినవిధంగా రైతులు వరిపంటలను సాగు చేసుకో వాలని సూచించారు. ప్రధానంగా దీర్ఘకాలిక వరివంగడాల ను కాకుండా స్వల్పకాలిక వరివంగడాలను ఎంచుకుని సాగు చేసుకోవడం మంచిదన్నారు. ఈ స్వల్పకాలిక వరివంగడాల్లో కూనారం 1638, ఆర్ ఎన్ఆర్ 21278, జేజీఎల్ 1798, తెలంగాణ సోనా-150 48, ఎంటీయు 1010 హెచ్ఎంటి సోనా వంటి స్వల్పకాలిక వరివంగడాలను సాగుచేసుకున్నట్లయితే మంచిదని అన్నారు. దీర్ఘకాలిక రకాలను నాటడం వల్ల చివరలో చలి ప్రభావం అ ధికంగా ఉండటం వల్ల పొట్ట దశ లో ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.

వెదజల్లే పద్ధతిని ఎంచుకోవాలి

రైతులు వరి సాగులో వెదజల్లే పద్ధతిని అవలంబించాలన్నారు. మనుషుల ద్వారా నాటువేయడం కన్నా వెదజల్లే పద్ధతి లో నేరుగా గింజలుచల్లడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చుని దీని ద్వారా నాటుకూళ్లు, ఇతర కూలీల ఖర్చు కూడా తగ్గించుకోవచ్చన్నారు. రెండుసార్లు దుక్కితో కూడా వెదజల్లే పద్ధతిని అవలంబించవచ్చు. లేదా దమ్ము చేయడం తర్వాత నీటుగా గొర్రుతోలుకొని డ్రమ్ సీడర్ ద్వారా గాని చల్లి పద్ధతిలోగాని సాగు చేసుకోవచ్చన్నారు. యాంత్రిక వ్యవసాయానికి రైతులు అలవాటుపడాలని అందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చేందుకు తనతో సహ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారన్నారు. మారిన పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయ పద్ధతులను అప్డేట్ చేసుకుంటూ రైతులు ముందుకు సాగాలని సూచించారు.

సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో మినుము, పెసర, బొబ్బెర, సాగుచేసుకోవాలి

వరినాట్లు వేయని భూముల్లో సెప్టెంబర్,అక్టోబర్ మాసాల్లో మినుము పెసర బొబ్బెర సాగు చేసుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ అన్నారు. ఈ పంటలకు నీరు, ఎరువులు, పెట్టుబడి తక్కువగా అవుతుందని, రైతులకు ఎక్కువ లాభాలు వస్తాయని అన్నారు.

రైతులు పంట నమోదు చేసుకోవాలి

రైతులు పంటల నమోదును విధిగా, తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జైసింగ్ తెలిపారు. పంట నమోదు చేసుకోకుంటే ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి నిరాకరిస్తారని తెలిపారు. మండలానికి ఎన్ని ఎరువులు అవసరమవుతాయో కూడా తెలుస్తుందన్నారు. మండలంలోని వారి ప్రాంతాల క్లస్టర్‌లలో ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉన్నారని, వారి వద్ద నమోదు చేసుకోవాలన్నారు.



పంటలకు బీమా వర్తిస్తుందా ? ఎప్పటినుండి వర్తిస్తుంది ? ఏ యే పంటలకు వర్తిస్తుంది ? పంటలబోనస్ గురించి తెలియజేస్తారా ?

ప్రభుత్వం నుండి పంటల బీమా, బోనస్ ల గురించి ఇంకా విధివిధానాలు రాలేదు. ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందిన వెంటనే మండలంలోని రైతులందరికీ సమాచారం ఇచ్చి తెలియపరుస్తాము. కానీ రైతులు మాత్రం తప్పనిసరిగా ఒకవేళ పంటల బీమా, బోనస్ వచ్చే అవకాశం ఉన్నందున పంట నమోదును ప్రామాణికంగా ఎంచుకొని పైరెండు పథకాలను వర్తింపచేస్తారు కాబట్టి రైతులు తప్పనిసరిగా ఏ ఏ సర్వే నెంబర్లలో ఏయే పంటలు వేసుకుంటున్నారో ఖచ్చితంగా క్లస్టర్ ఏఈఓల దగ్గర నమోదు తీసుకోవాలి.

కొత్తగా పోడు పట్టాలు పొందిన రైతులు ఏ విధంగా రైతు బీమా పథకం నమోదు చేసుకోవాలి ?

కొత్తగా రెవెన్యూ, పోడుపట్టాలు పొందిన రైతులు తప్పకుండా తమ పట్టా పాస్‌బుక్ ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు తో వచ్చి సంబంధించిన క్లస్టర్ ఏఈఓ ల వద్ద రైతు బీమా పథకం నమోదు చేసుకోవాలి అని తెలిపారు. ఎలాంటి కారణంతో నైనా రైతు చనిపోతే నామినీకి ఎల్‌ఐసి నుంచి పది రోజుల్లోగా రూ.5 లక్షల బీమా పరిహారం అందించడానికి ఈ పథకం తోడ్పడుతుందని అన్నారు. పచ్చిరొట్ట సాగు చేసిన రైతులు ఈసారి వర్షాభావ పరిస్థితుల వల్ల మొక్కలు పూర్తిస్థాయిలో ఎదగలేక పోయాయని పూతకు వచ్చిన తర్వాత దమ్ము చేసినట్లయితే ఫలితం ఉంటుందని అవసరమైతే చినుకులు పడుతున్న సమయంలో కొద్దిగా యూరియా వాడినట్లయితే పచ్చిరొట్ట సాగు ఏపుగా పెరుగుతుంది, తర్వాత భూమిలో కలియ దున్నడం వల్ల కంపోస్టుగా మారుతుందని అన్నారు. రైతులు వ్యవసాయపరంగా ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

వర్ధన్నపేట మండల ప్రజలకు, రైతు సోదరులకు
ఏరువాక శుభాకాంక్షలు
- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి. అధిక దిగుబడి పొందండి
- నాణ్యమైన విత్తనాలు నాటి, అధిక లాభాలు పొందండి.
- విత్తనాలు, ఎరువులు లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయండి.
- సేంద్రియ ఎరువులు వాడి, అధిక లాభాలు పొందండి
వి. సురేష్ కుమార్
ADA(Assistant Director of Agriculture) - వర్ధన్నపేట
మండల స్పెషల్ ఆఫీసర్ - వర్ధన్నపేట, జి॥ వరంగల్

రైతు దేశానికి వెన్నెముక
ఎస్.ఎస్.తాడ్వాయి మండల ప్రజలకు, రైతు సోదరులకు
ఏరువాక శుభాకాంక్షలు
- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి. అధిక దిగుబడి పొందండి
- నాణ్యమైన విత్తనాలు నాటి, అధిక లాభాలు పొందండి.
- విత్తనాలు, ఎరువులు లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయండి.
- సేంద్రియ ఎరువులు వాడి, అధిక లాభాలు పొందండి
పోరిక జైసింగ్
మండల వ్యవసాయ శాఖ అధికారి-ఎస్.ఎస్.తాడ్వాయి
జి॥ ములుగు

వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
M.R ట్రేడర్స్
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
మా వద్ద అన్ని రకముల విత్తనములు, పురుగు మందులు మరియు ఎరువులు లభించును
ప్రో॥ మాచర్ల శ్రావణ్
సెల్ : 9908353222
ఇ.నెం.2-299, పోచమ్మగుడి దగ్గర, మేన్‌రోడ్, భూపాలపల్లి

వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
- వర్షాలు విరివిగా కురవాలి...
- రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
- సేంద్రియ ఎరువులు వాడండి. భూసారాన్ని పెంచండి...
- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి, అధిక లాభాలు పొందండి
పమ్మిడి సాగర్ రావు
అధ్యక్షుడు
అల్లాడి సురేష్
కోశాధికారి
మండల ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ అసోసియేషన్
మం॥ మల్హర్‌రావు, జి॥ జయశంకర్

వర్షాలు విరివిగా కురవాలి.
రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
శ్రీ రాజశేఖర
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడి పొందండి.
- ఎరువులు, విత్తనాలు లైసెన్స్ పొందిన డీలర్ వద్దనే కొనండి.
- సేంద్రియ ఎరువులు వాడండి. భూసారాన్ని పెంచండి...
మెయిన్‌రోడ్, ముద్దులగూడెం రోడ్,
మం॥ గోవిందరావుపేట, జి॥ ములుగు

వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రో॥ చెన్నూరి శేషుబాబు
సెల్ : 8985169247
కవిత ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
మా వద్ద : అన్ని రకాల ఎరువులు, పురుగుమందులు & విత్తనాలు లభించును
గ్రా॥ రంగాపూర్, మం॥ ఎస్.ఎస్.తాడ్వాయి, జి॥ ములుగు

రైతు సోదరులకు శుభాకాంక్షలు
డీలర్ : ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు
సెల్ : 8341380766
సాయిరామ్ ఏజెన్సీస్
ఇ.నెం. 27-4-76, మెయిన్‌రోడ్, హసన్‌పర్తి

వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రో॥ కర్ర కృష్ణారెడ్డి
సెల్ : 99890 38520
కర్ర మల్లారెడ్డి
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
ఎరువులు మరియు పురుగుమందులు లభించును
పాత సినిమా టాకీసు ముందు, మం॥నల్లబెల్లి, జి॥వరంగల్

వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
మా వద్ద అన్ని రకముల విత్తనములు, పురుగు మందులు మరియు ఎరువులు లభించును
ప్రో॥ నర్మేటి రవితేజ
సెల్ : 8639684414, 99499 65424
మహేశ్వర ఆగ్రో ఏజెన్సీస్
గ్రా॥ కామారం, మం॥ ఆత్మకూరు, జి॥ హనుమకొండ

వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
మా వద్ద పురుగు మందులు, ఎరువులు మరియు కూరగాయలు, విత్తనములు లభించును.
ప్రో॥ మహ్మద్ అహ్మద్
సెల్ : 9989264331
8500583851
మహమ్మద్ ఖాజామైనోద్దీన్
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
ఇ.నెం.10-18, మేన్‌రోడ్, నల్లబెల్లి, జి॥ వరంగల్
అక్బర్ రైస్ మిల్, శనిగరం క్రాస్, నల్లబెల్లి

రైతు సోదరులకు ముందస్తు
తొలి ఏకాదశి శుభాకాంక్షలు
మా వద్ద అన్ని రకముల హైబ్రీడ్ విత్తనములు, పురుగు మందులు లభించును.
ప్రో॥ కె. అశోక్
సెల్ : 9704420116
ఆదిత్య ఆగ్రో ఏజన్సీస్
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
శివాలయం గుడి ఎదురుగా, గ్రా॥మం॥ ఆత్మకూర్, జి॥ హన్మకొండ

ASIAN CROP CARE
#23-27-20, Ranapratap street, Satyanarayanapuram, VIJAYAWADA-520011
Ph: +91-94401 58939, 9490015577 email: asiancropcarevja@gmail.com
website: www.asiancropcare.com
డీలర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు, శ్రేయోభిలాషులకు... రైతు సోదరులకు శుభాకాంక్షలు
మా వద్ద: ప్రత్తి, మిర్చి, వరి మరియు అన్ని రకాల పురుగుమందులు, నాణ్యమైన ఉత్పాదనలు మా కంపెనీలో ఉన్నాయి.
28 YEARS 1996-2024
సదా మీ రైతు సేవలో...
మేనేజింగ్ డైరెక్టర్ : గొర్లపాటి జగదీష్, సెల్ : 9490015577
జోనల్ మేనేజర్ : సుబ్రమణ్యం గుప్తా, సెల్ : 9866067255
అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ : నల్లింగ రమేష్, సెల్ : 7553587354
ఏషియన్ క్రాప్ కేర్ ఉత్పాదనలు వాడండి. అధిక దిగుబడులు పొందండి.

వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి. అధిక దిగుబడి పొందండి
- నాణ్యమైన విత్తనాలు నాటండి. అధిక లాభాలు పొందండి.
- విత్తనాలు, ఎరువులు లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయండి.
ప్రో॥ ఎల్. పోతరాజు, సెల్ : 9494281906
ఫార్మర్స్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
గ్రా॥ పస్రా, మం॥ గోవిందరావుపేట, జి॥ములుగు

వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
- వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి. అధిక దిగుబడి పొందండి
- నాణ్యమైన విత్తనాలు నాటండి. అధిక లాభాలు పొందండి.
- విత్తనాలు, ఎరువులు లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయండి.
ప్రో॥ ఎన్. సతీష్
సెల్ : 9490692311
భారత్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
గ్రా॥ & మం॥ గోవిందరావుపేట, జి॥ములుగు

తేనెటీగల కాలనీలకు ప్రోత్సాహకం

100 యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళిక

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

వరంగల్‌జిల్లాలో తొలిసారిగా తేనెటీగల కాలనీల ఏర్పాటుకు సబ్సిడీ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన వన శాఖ వార్షిక ప్రణాళికను సిద్ధం చేసింది. వరంగల్ జిల్లాలో 110 యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికను రూపొందించారు. యూనిట్‌కు రూ.800 సబ్సిడీ ఇవ్వనున్నారు.

శిథిల భవనాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి: నగర మేయర్



నవతెలంగాణ-వరంగల్

శిథిల భవనాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని నగర గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యం లో బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లలో శిథిలావస్థలో ఉన్న పురాతన భవనాలను తక్షణమే గుర్తించి ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రాబోవు 4 నెలల కాలం లో ఎలాంటి సెల్లార్ ల నిర్మాణాలు చేపట్ట కుండా చర్యలు తీసుకోవాలని, ఇంతకు ముందు తవ్విన ప్రాంతాల్లో పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలువ ఉండే అవకాశం గల సెల్లార్ లలో నీటిని బయటకు పంపించడానికి వీలుగా మోటార్ లు ఏర్పాటు చేసుకొని సన్నద్ధంగా ఉండాలని, సెల్లార్ ప్రాంతాల్లో విద్యుత్ ఉపకరణాలు (ప్యానల్ బోర్డు లు)ఉంటే వాటిని వెంటనే మొదటి అంతస్తులో ఏర్పాటు చేసుకు నేలా ప్రోత్సహించాలని సూచించారు. అనుమతులు లేకుండా లే ఔట్ లు చేయడానికి వీలు లేదని, పట్టణ ప్రణాళిక విభాగానికి వచ్చే గ్రీవెన్స్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఈకార్యక్ర మంలో ఇంచార్జ్ అదనపు కమిషనర్ కృష్ణారెడ్డి, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఎసిపి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏనుమాముల మార్కెట్ కార్యదర్శిగా నిర్మల నియామకం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా పోలేపాక నిర్మల నియమి తులయ్యారు. ఈ మేరకు మార్కె టింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీ బాయి బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ పనిచేసిన సంగయ్య ఏప్రిల్ 31న పదవి విరమణ చేయడంతో ఆ స్థానంలో ఇన్‌ఛార్జ్ కార్యదర్శిగా జమ్మికుంట మార్కెట్ కార్యదర్శి గుగులోతురెడ్డికి బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఆ స్థానంలో ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మార్కెట్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పోలెపాక నిర్మల ను పూర్తిస్థాయి హోదాలో నియమిస్తూ మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల శుభాకాంక్షలు

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శిగా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టిన పోలేపాక నిర్మలను చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా కార్యదర్శి నిర్మలకు పూల బోకే అందించి శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి గౌరవ ప్రధాన కార్యదర్శి మాడూరి వేదప్రకాష్ సంయుక్త కార్యదర్శి, సాగర్ల శ్రీనివాస్ కోశాధికారి అల్లే సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు జక్కి శ్రీకాంత్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవిని బుధవారం జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్యశారద దేవిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కను బహుకరించారు. వరంగల్ జిల్లాలోని యువజన సమస్యలను గ్రామ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్...

నాలుగు రోజుల్లో కేసును చేధించిన పోలీసులు

నవతెలంగాణ-నర్సంపేట



వ్యక్తి హత్య కేసులో పోలీ సులు నలుగురు నింది తులను అరెస్టు చేశారు. సీఐ డీ.రాంమూర్తి కథనం ప్రకారం.. నర్సంపేట పట్టణంలోని ఇంది రమ్మ కాలనీలో ఈ నెల 7న షేక్ రహీం అనే కిరాణ షాపు యజ మాని అనుమా నస్పదంగా బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకొంది. ఈ విషయంపై మృతుడి కుమారుడు షేక్ రషీద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. బుధవారం నర్సంపేట నుంచి ఖానాపురం వెళ్లే రోడ్డు పక్కన పాత బ్రిడ్జి వద్ద హంతకులు ఉన్నట్లు సమాచారం మేరకు అక్కడ ఉన్న సర్వాపురంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన దారంగుల ప్రవీణ్, బొంత రాజు, తాడెం పవన్, తాడెం శివకుమార్ నలుగురిని అదుపులో తీసుకొని విచారణ చేపట్టారు. షేక్ రహీంను హత్య చేసినట్లు అంగీకరించారు. ఇందిరమ్మ కాలనీకి చెందిన దారంగుల ప్రవీణ్ తాగుడుకు బానిసైయ్యాడు. ఈ నెల 7న రాత్రి రహీం ఒక్కడే ఇంట్లో ఉన్నాడని గమనించి అతని ఇంట్లో దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. తన స్నేహితులైన బొంత రాజు, తాడెం పవన్, తాడెం శివకుమార్‌తో కలిసి ఇంటికి వెళ్లి తలుపు కొట్టారు. రహీం నిద్ర నుంచి లేచి చూసి తెల్సిన వాడని భావించి తలుపు తీయగా ఆ వెంటనే అతడి మొఖంపై పిడుగుద్దులతో దాడి చేసి కిందపడేశారు. గొంతు నులుమి చంపి బావిలో పడేశారు. ఎవరు గుర్తు పట్టకుండా ఇంటి లోపల బురద జల్లి కిరాణం షాపులో మద్యం సీసాలు, సిగరేట్ బాక్సులు, రూ.వెయ్యి నగదు పట్టుకొని పరారయ్యారు. తెల్ల వారు జామున పలువురు బావిలో శవం ఉన్నట్లు గమనించి పోలీ సులకు సమాచారం అంది ంచారు. ఈ కేసు విచారణ చేపట్టి నిందుతుల వద్ద రెండు మోటర్ సైకిళ్లు, నాలుగు సెల్ ఫోన్‌లు, మద్యం సీసాలు, సిగరేట్ పెట్టెలు, రూ.వెయ్యి నగదు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపిం చినట్లు సీఐ తెలిపారు. ఈ సంఘ టనను నాలుగు రోజుల్లోనే చేధిం చిన ఎస్ఐ బీ.ప్రవీణ్, కానిస్టేబుల్ జగన్, రవి, రాఘవులు, యుగే ందర్, రాజు లను సీఐ అభిన ందించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT ADILABAD

ARB/CF.No. 213 / 2024.

BETWEEN:

M/s Shriram Chits India Private Limited Branch: Mancherial

...Disputant.

AND

Shankar Eada & 2 Others

...Opponents.

OP.No.3 Shiva Kumar Bujagundlla S/o. Rajanarsu aged 37 years, Occ: Arfisan Gr-II, Emp.No. 05105500, Place Of Working Sub Station Ameerpet. O/o: Divisional Engineer Electrical TSNDCL, Kandukur. R/o. H.No.2-94, Arshanpally, Nallabelly Mandal, Warangal District

Take notice that the above Dispute is filed against you and others for recovery of money, summon were issued on you, but you failed to receive the same, The above dispute is **posted on 20.07.2024** for your appearance. On that day you have you appear in person at **10-30 A.M.** before the Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/-

CHIT ARBITRATOR
DEPUTY REGISTRAR OF CHITS
ADILABAD

డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల పరీక్షలకు అభ్యర్థులు హాజరు కావాలి: కలెక్టర్

నవతెలంగాణ- ములుగు



ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 11, 13,1 4, 15వ తేదీలలో టైపింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. పోస్టుల భర్తీకి మే15న నోటిఫికేషన్ నెం.02/2024, తేది 15.05.2024 ద్వారా తేది. 17.05.2024 నుండి 22.05.2024 వరకు దరఖాస్తులు స్వీకరించడమైనదని, తేది.11.06.2024 న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ లను వెబ్‌సైట్ https://mulugu.telangana.gov.in లో పొందుపరిచి అభ్యర్థనలు స్వీకరించడమైనదని తెలిపారు. 10 డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు లకు 626 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. అందులో అర్హులైన 502 మందికి టైపింగ్ పరీక్షను గోవిందరావుపేట మండలం పస్రా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు అప్లికేషన్ అక్‌నాలెడ్జ్‌మెంట్ కార్డ్, ఫోటో కలిగిన గుర్తింపు కార్డుతో పరీక్షకు హాజరుకావాలని పేర్కొన్నారు. సందేహాల నివృత్తికి హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ 7013952246 కి ఆఫీస్ సమయంలో (ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 వరకు) సంప్రదించాలని తెలిపారు.

వరంగల్ జిల్లాలో తోటల సాగుకు వార్షిక ప్రణాళిక సిద్ధం..



357.50 ఎకరాల్లో పండ్లతోటలు

25 ఎకరాల్లో కూరగాయలు

125 ఎకరాల్లో పూలతోటలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

వరంగల్ జిల్లాలో పండ్ల తోటల పెంపకానికి 357.50 ఎకరాల్లో రూ.42.81 లక్షల వ్యయంతో పండ్ల తోటల పెంపకానికి 50 లేదా 40 శాతం రాయితీతో వార్షిక ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. అరటి, బొప్పాయి, మామిడి, నిమ్మ అవకాడో, డ్రాగన్ ఫ్రూట్ తదితర పండ్ల తోటల పెంపకానికి ఈ ప్రణాళికలో సబ్సిడీని పొందుపరిచారు. 25 ఎకరాల్లో రూ.2.00 లక్షల వ్యయంతో కూరగాయల సాగు, 125 ఎకరాలలో రూ.8 లక్షల వ్యయంతో పూల తోటల పెంపకానికి కార్యచరణ ప్రణాళికను రూపొందించారు. డ్రాగన్ ఫ్రూట్‌ను పండించే రైతులకు అత్యధికంగా రూ.64 వేల సబ్సిడీని అందించనున్నారు. తొలిసారిగా జిల్లాలో అవకాడో సాగుకు రైతులకు సబ్సిడీ ఇవ్వడానికి ప్రణాళికను రూపొందించారు.

వరంగల్ జిల్లాలో 357.50 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి 2024-25 వార్షిక ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. రూ.42.81 లక్షల సబ్సిడీ రైతులకు లభించనుంది. 25 ఎకరాల్లో కూరగాయల సాగు, మరో 125 ఎకరాల్లో పూల తోటల సాగుకు సబ్సిడీ ఇవ్వనున్నారు. పండ్ల తోటలకు సంబంధించి అరటి, బొప్పాయి, మామిడి, నిమ్మ అవకాడో, డ్రాగన్ ఫ్రూట్ తదితర పండ్ల తోటల సాగుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

పంట	మొక్కల సంఖ్య	రాయితీ (శాతం)	మొదటి సంవత్సరం	రెండో సంవత్సరం	మూడో సంవత్సరం	మొత్తం
అరటి	1,234	40	12,296	4,098	0	16,394
బొప్పాయి	1,234	50	9,000	3,000	0	12,000
మామిడి	160	40	3,936	1,312	1,312	6,560
నిమ్మ	111	40	3,840	1,280	1,280	6,400
అవకాడో			7,200	2,400	2,400	12,000
డ్రాగన్ ఫ్రూట్	1,200	40	38,400	12,800	12,800	64,000
కూరగాయలు	8000	40	8,000	0	0	8,000
పూలతోటలు	0	40	6,400	0	0	6,400

100 హెక్టార్లలో అరటి సాగు

వరంగల్ జిల్లాలో 100 హెక్టార్లలో అరటి సాగు చేయడానికి వార్షిక ప్రణాళికలో పేర్కొన్నారు. ఇందుకుగాను రూ.30.74 లక్షల సబ్సిడీని రైతులకు ఇవ్వనున్నారు. బొప్పాయి 30 హెక్టార్లు, మామిడి 5 హెక్టార్లు, డ్రాగన్ ఫ్రూట్ 2 హెక్టార్లు, అవకాడో 1 హెక్టార్‌లలో సాగు చేయడానికి ప్రణాళికను రూపొందించారు. తొలిసారిగా అవకాడోను సాగు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేయడం గమనార్హం. ఇప్పటికే జిల్లాలో పలువురు అభ్యుదయ రైతులు డ్రాగన్ ఫ్రూట్‌ను సాగు చేస్తున్నారు. అరటి 100 హెక్టార్లు, బొప్పాయి 30, మామిడి 5, నిమ్మ 5, డ్రాగన్ ఫ్రూట్ 2, అవకాడో 1 హెక్టార్లలో పండించడానికి ప్రణాళికను సిద్ధం చేశారు.

డ్రాగన్ ఫ్రూట్ రైతులకు అత్యధిక సబ్సిడీ

డ్రాగన్ ఫ్రూట్‌ను పండించే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక సబ్సిడీని ఇవ్వనుంది. 40 శాతం సబ్సిడీని రైతులకు అందించనున్నారు. మొత్తంగా రూ.64 వేల సబ్సిడీ అందిస్తారు. మొదటి ఏడాది రూ.38,400, రెండో ఏడాది రూ.12,800, మూడో ఏడాది రూ.12,800 సబ్సిడీగా రైతులకు ఇవ్వనున్నారు.

10 హెక్టార్లలో కూరగాయల సాగు

జిల్లాలో 10 హెక్టార్లలో కూరగాయల సాగుకు రంగం సిద్ధమైంది. ఇందులో భాగంగా టమాల, పచ్చిమిర్చి, వంకాయ నారును సబ్సిడీపై రైతులకు ఇవ్వనున్నారు. 1 హెక్టార్‌కు 20 వేల చొప్పున సబ్సిడీ ఇవ్వడానికి నిర్ణయించారు. కూరగాయల సాగులో ఒకే ఏడాది ఈ సబ్సిడీ అందిస్తారు.

50 హెక్టార్లలో పూల తోటల సాగు

జిల్లాలో 50 హెక్టార్లలో పూల తోటల సాగుకు ప్రణాళిక రూపొందించారు. హెక్టార్‌కు రూ.16 వేలు సబ్సిడీ ఇవ్వనున్నారు. పూల తోటల సాగుకు సంబంధించి ఒకే ఏడాది ఈ సబ్సిడీని ఇవ్వనున్నారు.

275 హెక్టార్లలో 'మల్చింగ్'కు సబ్సిడీ

చాలా ఏండ్లుగా నిలిచిపోయిన మల్చింగ్ పేపర్ సబ్సిడీ ఎట్టకేలకు తాజా వార్షిక రుణ ప్రణాళికలో మళ్లీ ప్రతిపాది ంచడం విశేషం. వరంగల్ జిల్లాలో 275 హెక్టార్లలో మల్చింగ్ పేపర్ పంపిణీకి ప్రతిపాదించారు. హెక్టార్‌కు రూ.16 వేల సబ్సిడీని రైతులకు ఇవ్వనున్నారు.

హన్మకొండ జిల్లాలో వార్షిక ప్రణాళిక సిద్ధం

215 ఎకరాల్లో పండ్ల తోటలు

100 ఎకరాల్లో పూల తోటలు

సబ్సిడీతో రైతులకు ప్రోత్సాహకం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

హన్మకొండ జిల్లాలో ఉద్యాన వన శాఖాధికారులు రూపొందించిన వార్షిక రుణ ప్రణాళికలో 215 ఎకరాల్లో పండ్ల తోటలు, 100 ఎకరాల్లో పూల తోటల సాగుకు రంగం సిద్ధం చేశారు. పండ్ల తోటలకు రూ.24.96 లక్షలు, పూల తోటలకు రూ.6.40 లక్షల సబ్సిడీని ఇవ్వనున్నారు. జిల్లాలో అరటి, బొప్పాయి మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో పండ్ల తోటల సాగుకు సబ్సిడీ ఇచ్చిన రైతులు సాగు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు.

హన్మకొండ జిల్లాలో 2024-25 వార్షిక ప్రణాళికలో భాగంగా 215 ఎకరాల్లో పండ్ల తోటలు, 100 ఎకరాల్లో పూల తోటలు సాగు చేయనున్నారు. జిల్లాలో అరటి 125 ఎకరాల్లో సాగు చేయడానికి ప్రతిపాదించారు. ఇందుకుగాను రూ.15.37 లక్షల సబ్సిడీని రైతులకు ఇవ్వనున్నారు. 22.50 ఎకరాల్లో బొప్పాయిని సాగు చేయడానికి ప్రణాళికను సిద్ధం చేశారు. ఇందుకుగాను రూ.2.25 లక్షల సబ్సిడీ రైతులకు ఇవ్వనున్నారు. మామిడి 37.5 ఎకరాల్లో సాగుకు సబ్సిడీని రూ.1.48 లక్షలు అందించనున్నారు. జామ 12.5 ఎకరాల్లో సాగుకు రూ.0.88 లక్షలను సబ్సిడీగా ఇవ్వనున్నారు.మరో 12.5 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్‌కు రూ.4.80 లక్షల సబ్సిడీని, అవకాడో 2.50 ఎకరాల్లో రూ.0.18 లక్షల మేరకు సబ్సిడీ ఇస్తారు.

100 ఎకరాల్లో పూలతోటలు

హన్మకొండ జిల్లాలో 100 ఎకరాల్లో పూల తోటలను సాగు చేయడానికి ప్రణాళికను రూపొందించారు. రూ.6.40 లక్షల సబ్సిడీని రైతులకు ఇవ్వడానికి ప్రతిపాదించారు.

80 యూనిట్ల తేనేటీగల కాలనీల ఏర్పాటు

హన్మకొండ జిల్లాలో తొలిసారిగా 80 యూనిట్ల తేనేటీగల కాలనీలను ఏర్పాటు చేయడానికి వార్షిక ప్రణాళికలో ప్రతిపాదించారు. ఈ మేరకు రూ.64 వేల సబ్సిడీని ఇవ్వనున్నారు.

175 హెక్టార్లలో మల్చింగ్ పేపర్

చాలా ఏళ్ల తరువాత మళ్లీ మల్చింగ్ పేపర్‌ను సబ్సిడీపై అందించడానికి రంగం సిద్ధమైంది. 2024-25 వార్షిక ప్రణాళికలో భాగంగా హన్మకొండ జిల్లాలో 175 హెక్టార్లలో మల్చింగ్ పేపర్‌ను రూ.28 లక్షల సబ్సిడీతో ఇవ్వనున్నారు.



స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా.. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ములుగు


స్కీమ్ వర్కర్లకు ఆశ, అంగన్‌వాడీలకు 14, 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు ఆల్ ఇండియా డిమాండ్స్ డే కార్యక్రమంలో భాగంగా ములుగు తహసిల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ విధానాలు వేగంగా అమలు జరుపుతుందని, ఇప్పటికే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను రూపొందించిందన్నారు. లేబర్ కోడ్‌లవలన కార్మికుల కనీస వేతనాలు పడిపోతాయని కార్మికుల హక్కులు కాలరాయబడతాయన్నారు. అంగనాడీల పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే రూ.రెండు లక్షలు కు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రేట్యూటీ సౌకర్యం కల్పించాలన్నారు. ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని హెల్త్ కార్డులు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక, ప్రైవేటీకరణ, విధానాలు విడనాడాలన్నారు. ఈకార్యక్రమంలో అంగనాడీలు పద్మరాణి, భాగ్యలక్ష్మి. సరిత, మొక్షరాణి, ధనలక్ష్మి, ఆశాలు మంజుల, రమాదేవి, రజిత, కవిత, స్వాతి, సరిత, సుజాత. శ్రావణి, స్వర్ణ, మాదవి తదితరులు100 మంది ఆశాలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

గోవిందరావుపేట:



దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధా నాలను చట్టాల సవరణలను ఆపా లని సీఐటీయూ మండల అధ్యక్షుడు ఉమ్మిడి ఉపేంద్ర చారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ సతీష్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జిట్టబోయిన రమేష్, ఉపాధ్యక్షుడు మంచోజు బ్రహ్మాచారి పల్లపు రాజు శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మంచాల కవిత నాయకులు ప్రేమ్ కుమార్, సతీష్, కొండయ్య, కోటిలింగం, కృష్ణ ,బాపయ్య, వెంకటాచారి గాజోజు, బ్రహ్మచారి, సీత, సువర్ణ, అచ్చమ్మ ,మచ్చ సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం:



కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా, గ్రామపంచాయతీ, మధ్యాహ్నం భోజన కార్మికులు తహ శీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపీడీఓ రాజేం ద్రప్రసాద్‌లకు బుధవారం కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా సీ ఐ టీ యూ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ర్యాలీగా వెళ్లి కార్మికుల సమస్యలతో కూడినటువంటి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నరసింహాచారి అంగన్‌వాడీ, కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, మిడ్ డే మీల్స్ , హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

వాజేడు:



దేశ వ్యాపితంగా జులై 10న కార్మికులు కోర్కెల దినోత్సవం సంద ర్భంగా వాజేడు మండలం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ యూనియన్ రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ కుమారస్వామి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యాకస జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, గతంలో పార్లమెంట్లో ఆమోదించుకున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాకుల వేలం ను రద్దు చేయాలని, ప్రైవేటుకరణను రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ వారిని పర్మెంనెట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతిరావు, సీఐటీయూ నాయకులు బత్తుల సంతోష్, ఆశవర్కర్స్ నాయకులు యాలం శ్యాంతకుమారి, సత్యవతి, సరిత, కుమారి, జ్యోతి తదితరలు పాల్గొన్నారు..

ప్రజా సేవే సంతృప్తినిస్తుంది: ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

ఎస్ఆర్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో బ్యాటరీ వాహనాలు పంపిణీ

నవతెలంగాణ- రాయపర్తి




మానవసేవే మాధవసేవ అని పెద్దలు చెప్పినట్లుగా ప్రజాసేవ ఎనలేని సంతృప్తినిస్తుందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఎస్ఆర్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు బ్యాటరీ వాహనాలు పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా కోలాట ఆటపాటలు డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలన్నారు. ఎస్ఆర్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. సేవ గుణాన్ని కలిగి ఉన్న శ్రీనివాస్ రెడ్డి రాయపర్తి మండల వాస్తవ్యుడు కావడం అదృష్టమని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

అనునిత్యం ప్రజా సేవలోనే ఉంటా: శ్రీనివాస్‌రెడ్డి

అనునిత్యం ప్రజా సేవలోనే ఉంటా అని ఎస్ఆర్ఆర్ సంస్థ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న వికలాంగులకు బ్యాటరీ వాహనాలు ఇవ్వడానికి ప్రణాళికలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చిన ఆదాయం నుంచి 30 శాతం ప్రజా సేవ కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. పురాతనమైన దేవాలయాలను, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే పాఠశాలలను అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలకు ఎనలేని సహకారాన్ని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డిలు అందిస్తున్నారని వ్యాఖ్యానించారు. వీరి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హామ్య నాయక్, మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు కక్కిరాల హరిప్రసాద్, కృష్ణమాచార్యులు, మహేందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, సరికొండ కృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుంట రమేష్, కుందూరు రామ్‌రెడ్డి, ఉల్లంగల నర్సయ్య, ఉల్లంగల యాదగిరి, ముద్రబోయిన వెంకన్న, సుదర్శన్ రెడ్డి, ఈరెడ్డి నరసింహారెడ్డి, గూగులోతు శీను, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





నవతెలంగాణ - పర్వతగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాకలో బుధవారం వనమహోత్సంలో బాగంగా చెట్లను నాటి, నూతన జీపీ బిల్డింగ్ నిర్మాణపు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం వివిధ గ్రామాల లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తారన్నారు. రైతు రుణమాఫీ చేయడానికి ఆఫీసర్లు కసరత్తులు చేస్తున్నారని, మరో ఐదు రోజుల్లో రుణమాఫీ సైతం అమలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే డయల్ యువర్ ఎమ్మెల్యేకు నేరుగా కాల్ చేసి చెప్పవచ్చన్నారు. వెంటనే ఆ సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్, తహసీల్దార్ వెంకటస్వామి, స్పెషల్ ఆఫీసర్ నరేశ్, ఎంపీవో శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి హుస్సేన్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ..

వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట మండలానికి సంబంధించిన 38 మంది లబ్ధిదారులకు రూ. 3,804,408 /- విలువగల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు 30 మందికి రూ.7,40,000 రూ. ల చెక్కులను బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదలు లబ్ది పొందుతున్నారని, మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- త్వరలో మీసేవా కేంద్రాలు, డైరీ ఫాంలు
- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని వారికి కావలసిన ప్రోత్సహకాలు ప్రభుత్వం అందిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా శక్తి పై డి ఆర్‌డిఎ, మెప్మా, వ్యవసాయశాఖ, పశుసంవర్థక శాఖల అధికారులతో మహిళాశక్తిపై ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ సంవత్సరం రూ.133 కోట్లు ఖర్చుపెట్టినట్లు తెలిపారు. త్వరలోనే మహిళలకు మీసేవ కేంద్రాలు, డైరీ ఫామ్‌లు పెట్టిస్తామని మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టించామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏమేమి పథకాలు ఉన్నాయని వివరించారు. మీరు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ఆలోచించి ఎక్కువ నిధులను పొంది మీ యూనిట్లపై ఖర్చు పెట్టాలని సూచించారు. ఈ సమావేశం మీ మీ ఆలోచనలు వివరించడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండలస్థాయిలోని కమిటీల ద్వారా వారి అభిప్రాయాలను తెలియజేస్తే దానికి అనుగుణంగా జిల్లాస్థాయిలో చర్చించి అమలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. జనాభా ప్రాతిపదికన మీరు యూనిట్లు ఏర్పాటు చేస్తే అవి ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. మహిళా శక్తి పథకం ద్వారా 14 పథకాలు ఉన్నట్లు తెలిపారు.

జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమాలు సమన్వయం చేయడానికి జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మహిళా శక్తి కింద మీరు తయారు చేసే ఉత్పత్తులకు మంచి గుర్తింపు ఉండాలని అన్నారు. మీరు ఇచ్చిన టార్గెట్‌ను చేరుకోవాలని, వారంరోజుల్లో యూనిట్లు ఎంపిక చేయాలని, యూనిట్లకు ఎంపికైన వారికి ట్రైనింగ్ ఇచ్చి వారిని సమర్థులుగా తయారు చేయాలని అన్నారు. కొత్త యూనిట్లు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్డిఓ పిడి నాగపద్మజ, ఎల్డియం శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ డిడి శ్రీనివాస్, మెప్మా అధికారి రజినీరాణి, వ్యవసాయశాఖఅధికారి దామోదర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా రోటరీ క్లబ్ సేవలు

- హనుమకొండ రోటరీక్లబ్ చైర్మన్ షారు ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే నీరుపేద విద్యార్థులకు రోటరీ క్లబ్ సేవలు ఎల్లప్పుడూ అందుతాయని హనుమకొండ రోటరీక్లబ్ చైర్మన్ షారు ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని జయగిరి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ అధ్యక్షతన రోటరీ క్లబ్ సేవా సంత అధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విద్యార్థులందరికీ రోటరీ క్లబ్ హనుమకొండ అధ్వర్యంలో దాత పైండ్ల మహిపాల్ రెడ్డి రూ.25వేల విలువైన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్లు విద్యార్థులకు అందజేశారు. అనంతరం హనుమకొండ రోటరీ క్లబ్ చైర్మన్ షారు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి కార్పొరేట్ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులకు ధీటుగా ఎదగాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యక్ష విద్యావిధానం ద్వారా విద్యాబోధన కొనసాగుతుందన్నారు.

ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలన్నారు. విద్యార్థులు లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌రావు, వైస్ ప్రసిడెంట్ వంగ రాజిరెడ్డి, సర్వీసు ప్రాజెక్టు చైర్మన్ జి. నరేష్, కోశాధికారి అంచూరి విజయ్‌కుమార్, క్లబ్‌ట్రైనర్ సతీష్‌కుమార్, క్లబ్ సభ్యులు బొల్లం మోహన్, రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీహరి, అనిత, యాకయ్య, విష్ణు మూర్తి, బి.శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కుడా చైర్మన్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు





కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఇనగాల వెంకట్రాంరెడ్డిని మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, మండలంలోని హౌజుబుజుర్గు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు షేక్‌ఖాసిం, సయ్యద్‌మౌలా, యూత్ నాయకులు కరీం, ఇష్తకార్ నైమత్‌లు బుధవారం హనుమకొండలోని ఆయన స్వగహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు.

సంస్కృత విభాగం పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడుగా కృష్ణయ్య

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ సంస్కృత విభాగ పాఠ్యప్రణాళిక అధ్య క్షులుగా హనుమకొండ కాకతీయ గవర్నమెంట్ కాలేజీ, సంస్కృత విభాగ అధ్యాపకులు డాక్టర్ ఈ. కృష్ణయ్యను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.

శాశ్వత పట్టాలివ్వాలని మంత్రి పొంగులేటికి వినతి

నవతెలంగాణ-కమలాపూర్



అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చి అసైన్డ్ రైతులకు శాశ్వత హక్కులు కల్పించేలా నిర్ణయం తీసుకోవాలని కోరుతూ బుధవారం రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ వినతిపత్రం అందించారు.

దివ్యాంగులకు భోజనం అందజేత

నవతెలంగాణ-శాయంపేట



పరకాల ఎల్ఐసి బ్రాంచ్‌లో ఏవోగా పనిచేస్తున్న యాదగిరిరావు దంపతులు తన మనవడు విశత్‌రావు సంతోషంగా ఉండాలని కోరుతూ బుధవారం హనుమకొండ అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగులకు పండ్లు, భోజనాన్ని సమకూర్చారు. పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలను దివ్యాంగుల సమక్షంలో జరుపుకొని వారికి భోజన వసతి సమకూర్చడం ఆనందంగా ఉం దని, ప్రతి ఒక్కరూ దివ్యాంగులకు ఏదో విధంగా ఆదుకోవాలని యాదగిరి రావు కోరారు. ఈ కార్యక్రమంలో అతిథి గృహం నిర్వాహకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన టీజీఓ ప్రతినిధులు

నవతెలంగాణ-సుబేదారి



రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బుధవారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టీజీఓ అధికారులు కలిసి ఎన్నికలకు ముందు బదిలీపై వెళ్లిన రెవెన్యూ, ఇతర శాఖల ఉద్యోగులను వారి జిల్లాలకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేయడంతో మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీజీఓ భవనానికి నిధులు కేటాయించాలని కోరినట్లు టీజీఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాద్యులు పరమేశ్వర్ రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పరిహారం మానవీయ కోణంలో ఉండాలి

- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



నవతెలంగాణ-సుబేదారి

రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో బాధితులకు చెల్లించే పరిహారం విషయంలో మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఆయన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్‌హెచ్ఏఐ సభ్యులు అనిల్ చౌదరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలతో కలిసి రీజనల్ రింగ్ రోడ్డు మంచిర్యాల -వరంగల్-ఖమ్మం-విజయవాడ కారిడార్ భూ సేకరణ సేకరణ పురోగతిపై ఎదురవుతున్న సమస్యలపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రావీణ్య, డీఎఫ్ఓ లావణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ శాశ్వతంగా భూములు కోల్పోవాల్సి వస్తున్నందున వారికి పరిహారం గరిష్టస్థాయిలో ఉండే విధంగా చూడాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై దృష్టిసారించి తక్షణం వాటిని పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా పూర్తి వివరాలతో పాటు ప్రతిపాదనలను సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మంచిర్యాల- వరంగల్-ఖమ్మం-విజయవాడ కారిడార్ హనుమకొండ జిల్లాలో 30 కిలోమీటర్లు ఉందని, 141 మందికి పాస్‌అవార్డు చేశామని, ధరల వ్యత్యాసం వల్ల రైతుల భూమి ఇచ్చేందుకు రావడంలేదన్నారు. ఆగస్టు రెండోవారానికల్లా ఆర్బిట్రేషను , స్ట్రక్చర్ పూర్తి చేస్తామని తెలిపారు.

కార్పొరేషన్ చైర్మన్‌గా జంగా రాఘవరెడ్డి బాధ్యతల స్వీకరణ





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్ర ఆయిల్‌సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా జంగా రాఘవరెడ్డి బుధవారం హైదరా బాద్ బషీర్‌బాగ్ పరిశ్రమల భవన్‌లో అట్టహాసంగా అభిమానుల మధ్య బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కుర్చీలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో పరిశ్రమ భవన్ కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మా ట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా జిల్లాలోని రైతులందరికీ న్యా యం చేశానని, అదేవిధంగా బ్యాంకు అభివృద్ధికి కూడా కృషి చేశానన్నారు. కార్పొరేషన్ పదవిని కూడా అందరికీ ఉపయోగపడేలా చేస్తానని చెప్పారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఇచ్చినటువంటి అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని ప్రజలందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. తమ శాఖ అభివద్ధికి ఎల్లవేళలా కషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు కతజ్ఞతలు తెలిపారు.

జంగాకు శుభాకాంక్షల వెల్లువ

వేలేరు : తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గా శ్రీ జంగా రాఘవ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా వారి ఛాంబర్ లో వేలేరు మండల కాంగ్రెస్ నాయకులు పలువురు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. వీరిలో ఉమ్మడి ధర్మసాగర్ మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, వేలేర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, వేలేరు మాజీ ఎంపీటీసీ కూరపాటి రమేష్, సీనియర్ నాయకులు పిన్నింటి తిరుపతి రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు బైరి అనిల్ కుమార్, మల్లికుదుర్ల కాంగ్రెస్ నాయకుడు నార్లగిరి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

కుడా చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంకట్రాంరెడ్డిని బుధవారం వర్ధన్నపేట ఎమ్మె ల్యే కేఆర్.నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కుందూరు వెంకట్ రెడ్డి, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్, అనిమిరెడ్డి కష్ణరెడ్డి, పోశల వెంకన్న, పల్లెపాటి రతన్ రావు, రుద్వేగ్‌రెడ్డి, గడ్డం శివరాం ప్రసాద్, మధు గౌడ్, మరుపట్ల సాయికుమార్, కర్ర హరీష్ రెడ్డి, గడ్డం విష్ణు, చేవ్వ శివరామకృష్ణ, ముచ్చర్ల స్టాలిన్, ఎస్కే జావిద్ తదితర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గాలపై రాజీలేని పోరాటం చేయాలి











- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య
- సమస్యలు పరిష్కరించాలని కార్మికుల ధర్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కార్మికుల పట్ల నియంతత్వంగా వ్యవహరిస్తూ యాజమాన్యాలకు గులాంగిరి చేస్తున్న పాలకవర్గాలపై రాజీలేని పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీ.ఉప్పలయ్య పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా పాలకవర్గాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని జూలై 10న హనుమకొండ తహశీల్దార్ కార్యాలయం ముందు డిమాండ్స్ డే సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ ఆల్ ఇండియా కమిటీ దేశవ్యాప్తంగా కార్మికుల డిమాండ్స్ డే నిర్వహించాలని, అన్ని రకాల కార్మికుల కోర్కెలను తహశీల్దార్, కలెక్టర్లకి వినతిపత్రాలు అందించాలనే పిలుపుమేరకు తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజు రోజుకీ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మిక హక్కులను కాలరాస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, యాజమాన్య వర్గాలకు తొత్తులుగా పాలకవర్గాలు పనిచేస్తున్నాయనిఉప్పలయ్య విమర్శించారు. దేశవ్యాప్తంగా పెరిగిన ధరలకు అనుగుణంగా అన్ని రకాల కార్మికులకు కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలని కార్మిక వర్గం ఇప్పటికే అనేకసార్లు పోరాటాలు, ఉద్యమాలు, ఆల్ ఇండియా సమ్మెలు నిర్వహించి ప్రభుత్వాల దష్టికి తెచ్చినప్పటికీ అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, 8 గంటల పని దినం అమలు, ఉద్యోగ భద్రత, కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాలో సిఐటియు జిల్లా నాయకులు కూస రాజేష్, మంద మల్లేశం, మాతంగి నవనీత, బోట్ల కుమార్, నారాయణ, శ్రీనివాస్, కళ్యాణి, సురేందర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించాని అంగన్వాడీల నిరసన

భీమదేవరపల్లి : సమస్యలను పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో భీమదేవరపల్లి ప్రాజెక్టు ఎదుట బుధవారం తమ నిరసన తెలిపారు అంగన్వాడీలు రిటైర్మెంట్ అయితే వేతనాల్లో సగం పెన్షన్ రూపంలో ఇవ్వాలన్నారు రిటైర్మెంట్ అవుతున్న టీచర్లకు లక్ష ఆయాలకు 50 వేలు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించడం దారుణమని అన్నారు గత ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా టీచర్లకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కర్ణూజ జమున ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రమాదేవి పెనాల శోభారాణి విజయలక్ష్మి రజిత అరుణ కౌసల్య పాల్గొన్నారు.

హసన్‌పర్తి : జూలై 20న కార్మిక దినాన్ని పాటించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం అవరణలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా కార్మికుల హక్కుల అమలుకు ప్రభుత్వం కృషి చేయాలని, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు చల్ల ప్రసాద్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు నాగరాజు, శ్రీలత, రజిత, రాజేందర్, కర్ణాకర్, ఆశ మండల నాయకులు ఎం.రజిత డి నవమణి సునీత పి.సరిత, రజిత, సిఐటియు మండల నాయకులు శ్రీవాణి, వనజ, లలిత, అజీమా, అనిషా శ్రీనివాస్, కుమారస్వామి, తదితర నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

సుబేదారి : జూలై 10న డిమాండ్స్ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీసభ్యులు ఆలకుంట యాకయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లారం సంపత్ మాట్లాడుతూ డిమాండ్స్ డే సందర్భంగా సమాన పనికి సమాన వేతనం, పెరుగుతున్న ఖర్చులతో ఆర్థిక భారం అధికమైందని కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి గత 10 సంవత్సరాలుగా సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్లీ ముందుకు వస్తుందని, ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. బొగ్గుబ్లాక్‌లను వేలానికి పూనుకుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతోపాటు ఉద్యోగ కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని అన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిన ఇచ్చిన హామీలు ఊసే లేదని, కార్మిక సమస్యలపై కనీసం పరిశీలన కూడా చేయలేదు.

ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలతో ఐటి అధిపతులు, ఫార్మా యజమాన్యంతో పాటు మధ్యతరగతి పారిశ్రామిక యజమానులకు పెద్దకాంట్రాక్టర్లతో అనేకసార్లు సమావేశం నిర్వహిస్తారు కానీ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంఘాలను ఆరునెలలుగా కనీసం అప్పాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదన్నారు. 15 నుండి 20 ఏళ్లుగా పనిచేస్తున్న ఆశలు, వయోపరిమితి దాటిన అంగన్వాడీటీచర్లు నామమాత్ర పరీక్షలకు నిర్వహిస్తామని నిర్ణయించడం అన్యాయం అన్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని కోరుతున్నాము అని ఆయన అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి. నేషనల్ మ్యానిటైజేషన్ పైప్ లైన్ ను రద్దు చేయాలన్నారు. బొగ్గు బ్లాక్ లను వేలం వెయ్యకుండా, కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలన్నారు. మున్సిపల్ కార్మికులకు పర్మిట్ చేయాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు ఆలకుంట యాకయ్య, యాస బాబు, సుధాకర్, రవి, మంజుల, శ్రీలత, శారద, రమాదేవి, శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పిస్తూ సిఐటియు నాయకులు కొత్తూరు యశోబు, ప్రధాన కార్యదర్శి రవి, శ్రీనివాస్, మహేందర్, రంజిత్, పుష్ప, లత, స్వరూపలు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు ఉద్యోగ,కార్మిక అనేక హామీలు ఇచ్చారు. అధికారములోకి వచ్చి ఆరు నెలలు గడిచిన ఇచ్చిన హామీల గురించి ఊసే లేదు. కార్మిక సమస్యలపై కనీసం చర్చ కూడా చేయలేదు. ఈ కాలంలో సీఎం రేవంత్‌రెడ్డి పారిశ్రామికవేత్తలు ఐటి అధిపతులు, ఫార్మ యాజమాన్యాలతో పాటు మధ్యతరగతి పరిశ్రమల యాజమాన్యులకు పెద్దపెద్ద కాంట్రాక్టర్లో అనేక సమావేశాలు జరిపారు. కానీ తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘాలకు ఆరు నెలలుగా కనీసం అపాయింట్మెంట్స్ కూడా ఇవ్వడం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బిజెపి బాటలో నేను ప్రయాణిస్తున్నది కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నది. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కార్మిక వ్యతిరేక విధానాలు విరమించుకోవాలని కోరారు.

ఫీవర్ సర్వే చేపట్టాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

సీజన్ వ్యాధుల నియంత్రణకు ఫీవర్ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం నుంచి వనమహోత్సవం, మహిళా శక్తి, ప్రజాపాలన మీ సేవ సహాయక కేంద్రాలు, పాఠశాల విద్యార్థులు స్కూల్ యూనిఫామ్స్, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతు పనులు, సీజనల్ వ్యాధులు నియంత్రణ, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై పంచాయతీరాజ్, వైద్య, విద్య తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. డయేరియా వంటి వ్యా ధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వారం వసతిగృహాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ర్యాపిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. గర్భిణీలను గుర్తించి 15 రోజులు ముందుగానే ఆస్పత్రికి తరలించాలని అన్నారు. వన మహోత్సవంలో భాగంగా అవెన్యూ డ్రైవ్ చేపట్టాలన్నారు. మండలంలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని నూటికి నూరు శాతం మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. మహిళా శక్తి కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తప్పుడు నివేదికలు ఇస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీపీఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఆర్డిఓ నరేష్, జడ్పి సీఈవో విజయలక్ష్మి పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, విద్యాశాఖ అధికారి రాజేందర్, అన్ని మండలాల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వైద్యమందించేందుకు కృషి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో పేదలకు ప్రభుత్వ వైద్యం అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తానని,గ్రామీణ ప్రాంత పేద ప్రజల కొరకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కేకేఎంఎస్ ప్రసాద్ హాస్పిటల్‌లో ప్రతిమ రిలీఫ్ హాస్పిటల్, అమృత వర్షిని ఫౌండేషన్ సహాయ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభించి మాటాడారు. గ్రామీణ ప్రాంత పేద ప్రజలు పట్టణాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని వారికి ఈ హెల్త్ క్యాంపులతో మేలు జరుగుతుందన్నారు. భూపాలపల్లిలో వంద పడకల ఆస్పత్రితో పాటు సింగరేణి ఏరియా ఆస్పత్రిలో సైతం అత్యాధునిక టెక్నాలజీతో వైద్య సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమృత వర్షిని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శ్యామ్ ప్రసాద్, శైలజ, ప్రతిమ రిలీఫ్ ఆస్పత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఊర చెరువు మరమ్మతులు పూర్తి

● ఐబీ సీఈ విజయభాస్కర్



నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మరావుపేట ఊర చెరువు మరమ్మతు పనులు పూర్తయ్యాయని ఐబీ సీఈ విజయభాస్కర్ అన్నారు. బుధవారం ఆయన చెరువు మరమ్మతు పనులు చివరి దశకు చేరగా పూర్తయిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల ఊర చెరువుకు పలుచోట్ల గండ్లు పడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. పంటలు కూడా పండని పరిస్థితిలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రూ. కోటి 70 లక్షలతో మరమ్మతు పనులు చేపట్టినట్టు చెప్పారు. ఈ వ్యవసాయ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని పూర్తిస్థాయి ఆయకట్టు సాగవుతుందని అన్నారు. ఆయన వెంట ఎస్సీ మోహన్‌రావు, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఈ బసవ ప్రసాద్‌గౌడ్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ

● జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ సాధ్యమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ మోసగాళ్ల బారి నుండి ప్రజలు మోసపోకుండా అవగాహన కల్పించే గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అనధికార లింకులకు స్పందించొద్దని అన్నారు. ఆధార్, బ్యాంకుఖాతా, వ్యక్తిగత వివరాలు ఎవరికి వెల్లడించొద్దని అన్నారు. సైబర్ క్రైమ్ బారీన పడితే సత్వరమే ఫిర్యాదు చేస్తే డబ్బు రికవరీ అయ్యే అవకాశం ఉందన్నారు. సమీప పోలీస్ స్టేషన్‌లో గానీ, 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు గానీ, ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో గానీ ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు జరిగే తీరుతెన్నులపై అవగహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ బాబు, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, సైబర్ క్రైమ్ సిబ్బంది, స్వామిగౌడ్, అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1లో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ కంపెనీ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ఉచిత బస్సును ఏర్పాటు చేశారు. ఉచిత బస్సును బుధవారం మండల తాజా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్క భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మలహాల్‌రావు మాట్లాడారు విద్యార్థులకు దూరభారం ఉన్నందున సిఎస్సార్ నిధుల నుంచి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. బస్సు సౌకర్యం ఏర్పాటు పట్ల ఏఎమ్మార్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఏఐటియూసి రిలే నిరాహార దీక్షలు @ 4వ రోజు



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన బొగ్గు బ్లాకుల వేలంకు నిరసనగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయం ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాలుగో రోజు కొనసాగాయి. దీక్షకు కేటికే-6 ఫిట్ కమిటీ నాయకులు కూర్చోగా, భూపాలపల్లి మున్సిపాలిటీ సీపీఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి సంఘీభావం తెలిపారు. సింగరేణి బొగ్గు బ్లాక్ ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామ్ చందర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి కుడుదల వెంకటేష్, బ్రాంచ్ కమిటీ మెంబర్ నూకల చంద్రమౌళి , సత్యనారాయణ , ఫిట్ సెక్రటరీ శ్రీను, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గణేష్, సత్యనారాయణ , రాంబాబు ,సేఫ్టీ కమిటీ సభ్యులు, మైన్స్ కమిటీ సభ్యులు, షిఫ్ట్ ఇన్చార్జులు, అసిస్టెంట్ ఇన్చార్జులు, గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు .





కార్మిక వ్యతిరేక విధానాలు వీడనాడాలి : సీఐటీయూ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద దేశవ్యాప్త కోరికల దినం సందర్భంగా అన్ని రంగాల కార్మిక వర్గాలు కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ మానుకోవాలని అన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనంతోపాటు 73వ షెడ్యూల్ ప్రకారం పరిశ్రమలు జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని అన్నారు. ఆశ వర్కర్లకు పరీక్షలు రద్దుచేసి కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. అంగన్‌వాడీ, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఐజేపీ వీఓఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో5ను సవరించి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనం పెంచాలన్నారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఈపీఎఫ్ చెల్లింపు జాప్యం చేసిన వారికి జరిమానాలు తగ్గించడానీ ఉపసంహరించుకోవాలన్నారు. సంక్షోభంలో ఉన్న పవర్లూమ్ చేనేత పరిశ్రమలను ఆదుకోలని కోరారు. ఈపీఎఫ్ పెన్షన్ దారులను కనీస వేతనం రూ.9వేలు తగ్గకుండా చెల్లించాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫేర్ కార్డులను రెన్యువల్ చేయాలని, కొత్తవారిని బోర్డులో నమోదు చేయాలని, విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్స్ అందరినీ అర్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు సీహెచ్ రవికుమార్, రాజేందర్, ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి, కుమారి, స్వరూప, రామ, సఫియా, లత, బక్కమ్మ, జ్ఞానేశ్వరి,శంకర్, సుభాన్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు

ఉద్యోగ భద్రత కల్పించాలి

చిట్యాల : కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్మికుల కోరికల దినం నిరసన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో తహసీల్దార్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భూక్య నవీన్ పాల్గొని మాట్లాడారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను మానుకోవాలన్నారు. తదితర అన్నిరంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని కోరారు. సీఐటీయూ నాయకులు, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుంచాల రాధిక, సాయి వేద, సుమలత, మానస, కళ్యాణి, రమ, భాగ్యలక్ష్మి, లక్ష్మి, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

'ఆశా వర్కర్లకు ఫిక్సడ్ వేతనం ఇవ్వాలి'

నవతెలంగాణ-టేకుమట్ల

ఆశా వర్కర్స్‌ను కార్మికులుగా గుర్తించి నెలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.26000 ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా కమిటీ సభ్యురాలు ఐరెడ్డి తిరుమల అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కోరికల దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా రాస్తారోకో నిర్వహించి స్థానిక తహసీల్దార్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు వైద్య రంగాన్ని పూర్తిగా ప్రైవేటు కరణ చేయడానికి ప్రయత్నించిందని అన్నారు. వైద్య రంగానికి బడ్జెట్ పెంచకుండా రాష్ట్రాలకు సరిపడా నిధులు విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. కరోనా సమయంలో ఆశా వర్కర్స్ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా



ప్రజలకు వైద్య సేవలు అందించారని, వారి సమస్యలు పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. ఆశాలకు నష్టం కల్పించే ఎగ్జామ్స్‌ను రద్దు చేయాలని, ప్రతి నెల రూ.10 వేలు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. సీఐటీయూ నాయకులు ఏలుకటి సమ్మయ్య, మైస రామచందర్, ఆశ వర్కర్లు సుజాత, కోమల, శాంత, రమ, సునీత, కృష్ణవేణి, పద్మ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మహాదేవపూర్ మండలం



అంబటపల్లి,కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిఐ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని బుధవారం స్థానిక తాసిల్దార్ రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశావర్కర్ల నిరసనకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు స్మరన్, కుమ్మరి రాజు ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశా వర్కర్స్ డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. కాటారం మండల నాయకులు సాగర్ ఈశ్వర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

'మేడిగడ్డ' 85గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం ప్రాజెక్టు పరిధి మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ లోకి బుధవారం 41వేల 500 క్యూసెక్కుల నీరు చేరినట్లు ఈఈ తిరుపతిరావు తెలిపారు. మహారాష్ట్ర తెలంగాణ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గోదావరి ప్రాణహిత నదుల్లోకి భారీగా నీరు చేరడంతో మేడిగడ్డ బ్యారేజీ వద్దకు 41వేల500 క్యూసెక్కుల నీరు చేరిందని, అంతే మొత్తంలో పూర్తిస్థాయిలో 85 గేట్లు ఎత్తివేసి దిగువకు వదిలినట్టు తెలిపారు. పూర్తిస్థాయి సామర్థ్యం 16.17 టీఎంసీలు కాగా ఈ సంవత్సరం పునరుద్ధరణ పనుల నేపథ్యంలో పూర్తిస్థాయి 85 గేట్లు ఎత్తివేసినట్టు చెప్పారు. దీంతో వచ్చిన నీరు వచ్చినట్లే దిగువకు వదులుతున్నామని అన్నారు.

'పాఠశాల'లో వన మహోత్సవం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి ప్రకాష్‌బాబు మాట్లాడుతూ.. వాతావరణ సమతుల్యతను కాపాడేది కేవలం చెట్లేనని, చెట్లను సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల ఎస్సీ కాలనీ ప్రధానోపాధ్యాయులు రత్న తిరుపతిరెడ్డి, సర్వత్ సుల్తానా, పసుల శంకర్, రషీద బేగం, మల్లేశం, శరత్, రాజ్‌కుమార్, సునీత, అంజుం సిద్ధికా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీకి సన్మానం



నవతెలంగాణ-మహాదేవపూర్

మండల ప్రజలకు ఐదేండ్లుగా సేవలు అందించిచిన తాజా మాజీ ఎంపీపీ బి రాణీబాయిరామారావును జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు బుధవారం సత్కరించారు. ఈ సందర్భంగా రాణీబాయి మాట్లాడుతూ... ఐదేండ్లలో మైనార్టీ సంక్షేమం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. మండల పరిషత్ నిధులతో ఈద్గా కాంపౌండ్ వాల్, చిన్న మసీదు వద్ద కమ్యూనిటీ హాల్ గ్రామంలోని మూడు మసీదు వద్ద, ఖబ్రస్థాన్‌లో లైట్లు ఏర్పాటు చేశామని ఈద్గా వద్ద బోరు బావిని మంజూరు చేశామని అన్నారు. ప్రత్యేక కోటా ద్వారా 100 ఇందిరమ్మ ఇండ్లతో మైనార్టీ కాలనీ ఏర్పాటుకు కృషి చేద్దామని అన్నారు. ఉర్దూ మీడియం హైస్కూల్ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు, టీచర్ పోస్టుల మంజూరుకు కృషి చేద్దామని అన్నారు. మైనార్టీ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇరిషాద్ అహ్మద్ మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని అన్నారు. మైనార్టీ కాంగ్రెస్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలావుద్దీన్, ఉపా ధ్యక్షులు ఇరిషాద్ అహ్మద్, కార్యదర్శి గయాస్‌ఖాన్, నాయకులు కలిమొద్దీన్, శంశీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని తహసీల్ధార్‌కు వినతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని సూరారం రాపల్లికోట, లక్ష్మీపురం గ్రామాల రైతుల ఆయకట్టుకు నీరందించే చింత గండి చెరువు కాలువ ఆక్రమణకు గురవుతుందని చర్యలు తీసుకోవాలని రైతులు ముల్కల సాంబరెడ్డి, రత్న రమేష్ కోరారు. బుధవారం స్థానిక తహసీల్ధార్‌కు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడారు. చింతగండి చెరువు కింద 500 ఎకరాల ఆయకట్టు ఉందని అన్నారు. కాలువ పక్కనున్న రైతులు ఆక్రమించుకోవడంతో చివరి ఆయకట్టుకు నీరందడం లేదన్నారు. ఇదే కాక కాలువ పక్కన ఉన్న ఎడ్ల బండి రహదారి, రాపల్లి కోట చర్చి వద్ద నుండి ఎల్కేశ్వరం వరకు ఉన్న రహదారిని కూడా ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

ఎడ్లపల్లి షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పరిధి షిర్డీ సాయిబాబా ఆలయ నూతన కమిటీని ఆలయ ప్రాంగణంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షిర్డీ సాయిబాబా ఆలయ వర్కింగ్ ప్రసిడెంట్‌గా బత్తుల తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా జనగాం బాపు, జంగిడి శ్రీనివాస్ ఎన్నికవ్వగా ప్రధార కార్యదర్శిగా జంగిడి సమ్మయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కోలేటి రాజబాబు, జనగాం శంకర్ ఎన్నికవ్వగా కోశాధికారిగా ఉప్పట్ల ప్రభాకర్, ముఖ్య సలహాదారులుగా జనగాం పోచయ్య, వాల యాదగిరిరావు ఎన్నికయ్యారు. మీడియా ఇన్‌చార్జిగా, ప్రచార కార్యదర్శిగా బాలాజీ శ్రీనివాస్‌తోపాటు ఆలయ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని ఆలయ నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కృషి

● వరంగల్ ఎంపీ కడియం కావ్య

● ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రతి ఇంటికి అందేలా కృషి చేయాలి

● భూపాలపల్లి ఎమ్మెల్యే

గండ్ర సత్యనారాయణ రావు





నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లిలో ఇండస్ట్రియల్ కారిడార్, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని వరంగల్ ఎంపీ కడియం కావ్య హామీ ఇచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన ఎంపీ కడియం కావ్య విజయోత్సవ అభినందన సభకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షత వహించగా కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కృత నిశ్చియంతో పని చేసే గొప్ప నాయకుడని కొనియాడారు. నాలుగు నెలల కాలంలోనే భూపాలపల్లి అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందన్నారు. భూపాలపల్లికి రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం, భూపాలపల్లి హైదరాబాద్ హైవేలో ఇండస్ట్రీయల్ కారిడార్, ఎకనామికల్ కాలిడార్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్లమెంట్ సమావేశాల్లో నరేంద్ర మోడీలో ఓ నియంతను చూశానని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో మణిపూర్‌లో జరిగిన ఘటనపై మోడీ స్పందించలేదన్నారు. మణిపూర్ ఎంపీకి కూడా మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, మోడీకి పేదలన్న, ఎస్సీలు ఎస్టీలు, ముస్లింలు, క్రిస్టియన్లు అంటే గిట్టదని ఆరోపించారు. ప్రధాని మోడీ భయపడుతూనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని,రానున్న రోజుల్లో కేంద్రంలో రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించుకునే బాధ్యత తనపై ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందేలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. మారుమూల ప్రాంతమైన భూపాలపల్లిని అభివృద్ధి చేయాలని ఎంపీని కోరారు. జిల్లాలో డీబీఎం 38 కెనాల్, ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత కరెంట్, రూ.500 వంట గ్యాస్, త్వరలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నామని తెలిపారు. ఆగస్టు 15 లోపు రైతులకు రూ.2లక్షల మేర రుణమాఫీ చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో అక్రమ దందాలను సహించేది లేదని, మట్టి, మొరం, ఇసుక అవసరం ఉన్న ప్రజలు ట్రాక్టర్‌తో తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఓబీసీ సెల్ జాతీయ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి, రవి కుమార్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, క్యాథ రాజు సాంబమూర్తి, అంబాల శీను, ఎస్ఎస్ఆర్, చాడ రఘునాథరెడ్డి, అప్పం కిషన్, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, పిల్లలమర్రి శారద నారాయణ, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గత తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో 3797మంది 61 ఏండ్లు పైబడిన వీఆర్ఏల నియామక పత్రాలు త్వరితగతిన ఇచ్చి వారి సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏల వారసుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ చెన్నపురి హరీష్ డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం వీఆర్ఏలు 20555మందికిగాను 16,758 మంది కి ఉద్యోగం కల్పించారని మిగిలిన 61 సంవత్సరాలు పైబడిన 3797మంది వీఆర్ఏ వారసులకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని గత ప్రభుత్వం జీవో జారీ చేసిందని అన్నారు. సర్క్యులర్ జారీ చేసి ఏడాది గడుస్తున్నా వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని వాపోయారు.



ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వారసుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ చెన్నపూరి హరీష్‌గంధం సురేష్ ,గౌతమ్ రాజు, చెన్నూరు కరుణాకర్, మేనక, లావణ్య, నరసింహులు, మధు, సాయి వరుణ్, వెంకటేశ్వర్లు, కిరణ్ ,రాజు,లక్ష్మణ్, భద్రయ్యసాంబయ్య, సమ్మయ్య సుధాకర్,మధుకర్ రహీం, నవీన్, వనజ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద, బస్టాండ్ వద్ద ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమా నాస్పద వాహనాలను తనిఖీ చేసి వాహన పత్రాలు పరిశీలించి అనుమానిత వ్యక్తులను విచారించి వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సివిల్ సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగ నియామకాలకు అర్హులైన మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి బి.రవీందర్ బుధవారం తెలిపారు. ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు జులై 19 వరకు అవకాశం ఉందని, శిక్షణ తరగతులు ఈనెల 22 నుండి తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత శిక్షణకు ప్రిలిమ్స్ క్వాలిఫై అయిఉండాలని, రిజిస్ట్రేషన్ కోసం తెలంగాణ మైనార్టీ స్టడీ సర్కిల్ హైదరాబాద్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 040-23236112 ఫోన్ నంబర్ లో సంప్రదించాలన్నారు.

అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని బండ్లగూడెం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో మూడు అసిస్టెంట్‌కుక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి అన్నపూర్ణ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఈ అసిస్టెంట్ కుక్ ఖాళీలను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడం జరుగుతుందన్నారు. వేతనం రూ.9750లు ఉంటుందని, ఏడవ తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తి కలిగిన లింగాలగణపురం మండలానికి చెందిన మహిళలు ఈనెల 13న సాయంత్రం 4 గంటలలోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 8179985886 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

వెనుకబడిన తరగతుల వారికి ఉచిత శిక్షణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మెయిన్ పరీక్ష కొరకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు హైదరాబాదులోని బీసీస్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, వెనుకబడిన తరగతుల సంక్షేమ జిల్లా అధికారి బి.రవీందర్‌లు బుధవారం తెలిపారు. మెయిన్స్‌కు అర్హత సాధించి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 19 లోగా తమ దరఖాస్తులను వెబ్సైట్లో నమోదుచేయాలని కోరారు. హైదరాబాదులోని లక్ష్మీ కాలనీలోని తెలంగాణ బీసీస్టడీ సర్కిల్లో, ఖమ్మం జిల్లాలోని తెలంగాణ స్టడీ సర్కిల్లో 75రోజులపాటు ఈ శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. ప్రతి కేంద్రంలో 150మంది చొప్పున శిక్షణను ఇస్తున్నట్లు, కోచింగ్ సమయంలో ప్రతి విద్యార్థికి రూ.5వేల ఉపకార వేతనం మంజూరు చేస్తున్నట్లు, మరిన్ని వివరాలకు 040-24071178 ఫోన్ నెంబర్లు సంప్రదించాలని కోరారు.

చైర్మన్‌కు వీరయ్యకు ఘన సన్మానం





నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ముత్తినేని వీరయ్యకు ఘన సన్మానం లభించింది. బుధవారం ఆయన మలక్‌పేటలోని వికలాంగుల కార్పొరేషన్ భవనంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జనగామ జిల్లా పురగిరి క్షత్రియ పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తినేని వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము, రాష్ట్ర పురగిరి క్షత్రియ పెరిక సంఘం ఉపాధ్యక్షులు ముత్తినేని ఉపేందర్, జిల్లా పెరిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాల సిద్ధులు, జిల్లా యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

చైర్మన్ వీరయ్య కలిసిన గడ్డం అంజయ్య

లింగాలఘనపురం : వికలాంగుల కార్పొరేషన్ చైర్మగా బాధ్యతలు చేపడుతున్న ముత్తినేని వీరయ్య ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనగామ జిల్లా వికలాంగుల తరపున మండలంలోని కుందారం గ్రామానికి చెందిన గడ్డం అంజయ్య హాజరై శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

ఘనంగా లూయిస్ మండే డాగురె వర్ధంతి



నవతెలంగాణ-పాలకుర్తి

ఫోటో, కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురె 173 వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు రాపోలు రాంబాబు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పట్వారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు, ఎడవెల్లి వెంకన్న, కార్యదర్శి గజ్జి రాజు, ఉపాధ్యక్షుడు గుడికందుల నాని , ప్రధాన కార్యదర్శి చిన్నబోయిన అశోక్, కోశాధికారి చిలుముల్ల బాబు, రాపోలు లక్ష్మణ్, బొమ్మగాని ప్రదీప్, వర్ధమన్ శ్రీనివాస్, సోమన్న, సతీష్, మహేష్, రమేష్, రమణశ్రీ, సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు ఉండాలి



నవతెలంగాణ-ఆత్మకూరు

విద్యార్థుల్లో చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు ఉండాలని మండల విద్యాధికారి రమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని సేయింట్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో స్కూల్ పీపుల్స్ లీడర్, గ్రూప్ ఇన్ చార్జ్ కెప్టెన్స్ ల ప్రమాణ స్వీకారణా కార్యక్రమానికి మండల విద్యాధికారి రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమే మాట్లాడుతూ పిల్లల్లో చిన్నప్పటి నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని రాబోయే కాలానికి నేటి విద్యార్థులే నాయకులని అన్నారు. మంచి క్రమశిక్షణ సేయింట్ థెరిస్సా పాఠశాలలో ఎప్పటినుంచో విద్యార్థులకు తీర్చిదిద్దుతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జోయ్, వైస్ ప్రిన్సిపాల్ రోస్మి, కరస్పాండెంట్ లిస్ మేరీ, ఉపాధ్యాయ బందం విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మార్చాలని వినతి

నవతెలంగాణ-కమలాపూర్



భీమదేవరపల్లి సబ్బు రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఎల్కతుర్తికి తరలించాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను బుధవారం కలిసి టిపిసిసి కోఆర్డినేటర్ రవీందర్ వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసౌకర్యాలతో మారుమూల ప్రాంతంలో ఉండబడిన భీమదేవరపల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయంను అన్ని మండలాలకు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఎల్కతుర్తికి మార్చాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలసి, వరంగల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ సుభాషిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విష్ణుదాసు వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి అందరూ సహకరించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



మత్స్యకారుల, మత్స్యరైతుల అభివృద్ధికి సమాజంలోని అన్నివర్గాల వారు సహకరించాలని ఆశాఖ జిల్లా అధికారి నాగులు, మత్స్యసహకార సంఘం జి ల్లా చీఫ్ ప్రమోటర్ నీల రాజు అన్నారు. జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లోని కార్యాలయంలో జరిగిన కార్యక్ర మంలో వారు మాట్లాడుతూ మత్స్యకారులందరూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని ఉపయోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. బీమాపథకాన్ని అమలు చేయాలన్నారు. రైతులు చేపల పెంప కాన్ని చేపట్టి ఉపాధి పొందాలన్నారు. చేపలను ఆహారంగా తీసుకోవడం వల్ల ఒనగూరే ప్రయోజనాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం విరివిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం షామీర్‌పేట్ డైరెక్టర్ స్వామి, బచ్చన్నపేట డైరెక్టర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాల అమలు
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి
- పాలకుర్తిలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ





నవతెలంగాణ-పాలకుర్తి

పేదల అభ్యున్నతి కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో రాజకీయాలకతీతంగా పేదలకు సంక్షేమపథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే మామిడాల యశస్విరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలులోకి తీసుకు వచ్చిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు చోటు లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో వివక్షకు తావులేదని ప్రతీ పేదవాడు లబ్ధి పొందాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని పేర్కొన్నారు. పేదలపట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని విమర్శించారు. కళ్యాణలక్ష్మి పథకం కోసం దరఖాస్తులు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు తీసుకోని లబ్ధిదారులకు న్యాయం చేస్తామన్నారు.

పాలకుర్తి నియోజకవర్గంలోని అర్హులైన పేదలందరూ లబ్ధి పొందడమే ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా నిలుస్తుందని, గ్రామాల్లో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల ఆనవాళ్లు దర్శనమిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందేందుకు లబ్ధిదారులు ఎవరికి లంచాలు ఇవ్వకూడదని సూచించారు. ఎవరైనా లంచాలు అడిగినా, అవినీతికి పాల్పడినా తన దష్టికి తీసుకురావాలని తెలిపారు. అవినీతి రహిత సమాజాన్ని నిర్మించేందుకే ప్రతి ఒక్కరూ మార్పును ప్రారంభించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీవో ఎ.రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎన్ఆర్ఐ శరత్ చంద్ర, ఏఆర్ఐ రాకేష్, నాయకులు జలగం కుమార్, గుగ్గిళ్ళ ఆదినారాయణ, గోనే మహేందర్ రెడ్డి, చిలువేరు కష్ణమూర్తి, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, భూమా రంగయ్య, పోగు శ్రీనివాస్, లావుడియా భాస్కర్ నాయక్, గాదెపాక భాస్కర్, బండిపెళ్లి మనమ్మ, మాదాసు హరీష్, బైకాని ఐలేష్ ల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు

- టిప్పర్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు : కేసు నమోదు
- గ్రామస్తులను బెదిరించిన ఇసుక అక్రమవ్యాపారులు
- చర్యలు తీసుకోవాలని స్థానికుల ఫిర్యాదు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్ / జనగామ

మండలం చీటా కోడూర్ వాగు నుండి ఇసుకను అక్ర మంగా తరలిస్తుండగా టిప్పర్‌ను గ్రామస్తులు మంగళవారం రాత్రి సమయంలో అడ్డుకున్నా రు. ఇసుకను రాత్రి పూట అక్ర మంగా తరలిస్తుండగా గ్రామ స్తులు పట్టుకునేందుకు ప్రయత్నించగా ఇసుక వ్యాపారులు, టిప్పర్ డ్రైవర్ గ్రామస్తుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. దీంతో గ్రామస్తులు జనగామ పోలీసులకు సమాచారం అందించా రు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఇసుక టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. రావుల రఘుతో పాటు ఇతర గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు. ప్రస్తుతం ఇసుకకు డిమాండ్ ఉండడం, జనగామ పట్టణ పరిసర ప్రాంతాల్లో చీటాకోడూర్ వాగులోనే ఇసుక విరివిగా ఉండడంతో ఇటీవల తరచుగా అక్రమంగా ఇసుకను వ్యాపారులు తరలిస్తున్నారు. ఈ విషయమై నెలరోజుల క్రితం జనగామ ఏసీసీ వాగును సందర్శించి అక్రమంగా ఇసుకను తీస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించినప్పటికీ వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు తీసుకోవాలని పోలీసులకు గ్రామస్తుల ఫిర్యాదు



అక్రమంగా ఇసుక తరలిస్తుండగా అడ్డుకున్న చిటకోడూ రు గ్రామస్తులను ఇసుక అక్రమ దారులు బెదిరింపులకు దిగా రు. బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చెడుపోడూరు గ్రా మస్తులు పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సం దర్భంగా గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ జనగామ మం డలం చీటకోడూరు గ్రామంలోని చీటకోడూరు-యశ్వంతపూర్ వాగు పై నిర్మిస్తున్న చెక్ డ్యామ్ నుంచి గతంలో అనేకమార్లు అక్రమ ఇసుకరవాణా చేస్తున్న వారిపై గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు. అలాగే మంగళవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని పోలీసులకు అప్పగించా మన్నారు. టిప్పర్‌ను పోలీసులకు పట్టించిన యువకులను కొందరు ఇసుక అక్రమ రవాణాదారులతో పాటు చెక్‌డ్యాం ని ర్మిస్తున్న కాంట్రాక్టర్ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. వీరిపై వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు ఆర్థిక చేయూత

నవతెలంగాణ-దేవరుప్పుల

కామారెడ్డి గూడెం గ్రామ పాఠశాలలో 2023-2024 సంవత్సరంకుగాను అత్యధిక మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు గ్రామ మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్, పాల కేంద్రం చైర్మన్ మహ్మద్ గూలం రసూల్ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గూలం రసూల్ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. అందుకే ప్రతి సంవత్సరం ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం పోత్సాహకంగా అందించి వారికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రకుమార్ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శోభారాణి ., పి.అరుణ, అన్వర్ సుల్తానా, అమ్మ ఒడి అధ్యక్షురాలు పులిపంపుల మమత, చింత నిఖిల్, సాయి, సందీప్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోస్టర్ మేకింగ్ పోటీలు : డీఈఓ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

నేడు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అన్ని మండల కేంద్రాల్లో విద్యాశాఖ మండల నోడల్ అధికారుల ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'మహిళల సాధికారత, సమానత్వాన్ని సాధించడం : మెరుగైన ప్రపంచం కోసం జనాభా నియంత్రణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం అనే అంశాలపై పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్స్ నిర్వహిస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి రాము బుధవారం తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానంలో నిలిచిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటారని, అలాగే మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఈనెల 12న జనగామలోని ఏకశిల బీఈడీ కాలేజీలో జిల్లాస్థాయి పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్స్ నిర్వహిస్తామన్నారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ఉంటాయని ఈ సందర్భంగా డిఇఓ తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు తగిన విధంగా అవగాహన కల్పించి పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

వీధి కుక్కల స్వైరవిహారం ప్రజల్లో భయందోళన




నవతెలంగాణ-ఆత్మకూరు

మండల వ్యాప్తంగా వీధి కుక్కల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కుక్కల దాడులతో ఆయా గ్రామాల్లో ప్రజలు గాయాలతో హాస్పిటల్లో చేరినా సంఘటనలు అనేకం. వీధి కుక్కలు చాలా సందర్భాల్లో ప్రజలపై దాడి చేసి గాయాలు చెశాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధులు కుక్కల దాడులకు గురవుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో బయటకు వెళ్లడానికి ప్రజలు భయపడుతున్నారు. వీటి వల్లా రాబీస్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. ఇది ప్రజల ఆరోగ్యానికి భయానక ముప్పు అని అంటున్నారు.

గ్రామాల్లో కుక్కలు తిరగడం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లో కుక్కల పాపులేషన్ విపరీతంగా పెరిగిపోయింది. వాటి కంట్రోల్ కోసం తగు టీకాలు వేయించండి ద్వారా వాటి సంఖ్యను నియంత్రించాలని కోరుతున్నారు . సంబంధిత అధికారులు చొరవ చూపి మండల, పంచాయితీ ఇతర అధికారులు కుక్కల నియంత్రణ కోసం చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చైర్మన్ రాఘవరెడ్డి ప్రమాణ స్వీకారానికి తరలిన జిల్లా నాయకులు





నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ అభివద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కాంగ్రెస్‌నేత జంగా రాఘవరెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ పరిశ్రమ భవన్‌లో మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు మనదేనని కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు శివ కుమార్ గుప్తా, బసవగాని అనిల్‌గౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

దేవరుప్పుల : రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా జంగా రాఘవరెడ్డి పదవీ బాధ్యతల స్వీకారోత్సవం హైద్రాబాద్ లోని బషీర్ బాగ్ లో బుధవారం నిర్వహించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ జంగా రాఘవరెడ్డి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేసి,శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసంపెల్లి మహేందర్, తోటకూరి రమేష్, రెడ్డిరాజుల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్, ఉప్పుల ప్రకాశ్, పత్తేపురపు శేఖర్, రుద్రోజు చారి, గొడిశాల శ్రీను, సోమ నర్సయ్య, భాస్కరాచారి, నరే ష్ క్రాంతి, శ్రీను తదితరులు ఉన్నారు.

కాలువల నిర్మాణం కోసం భూసేకరణ పనులు పూర్తి చేయాలి



- దేవాదుల అధికారులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశం

నవతెలంగాణ-పాలకుర్తి

వ్యవసాయానికి పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ల ద్వారా సాగునీరు అందించేందుకు కాలువల నిర్మాణాల కోసం భూసేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని దేవాదుల అధికారులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో దేవాదుల ఈఈ ప్రవీణ్, జనగామ ఆర్డీవో దేవరాయ కొమురయ్య, దేవాదుల ఏఈ యాదగిరిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాటాడుతూ చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లతో పాటు దేవాదుల ప్రధాన, ఉప కాలువల నిర్మాణం కోసం 2961 ఎకరాల భూమి అవసరం ఉండగా, 2289 ఎకరాల భూమిని సేకరించి రైతులకు పరిహారం అందించి, రిజర్వాయర్ పనులతో పాటు కాలువల తవ్వకాలను ప్రారంభించామని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

పెండింగ్‌లో ఉన్న భూసేకరణకు రైతులు సహకరించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యేకు అధికారులు వివరించారు. పాలకుర్తి రిజర్వాయర్ ద్వారా రైతులకు సాగునీరు అందించే కాలువల నిర్మాణం కోసం 90 ఎకరాలు, చెన్నూరు రిజర్వాయర్ ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు కాలువల నిర్మాణం కోసం 564 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి భూసేకరణ కోసం రైతులతో చర్చిస్తామని తెలిపారు. భూ సేకరణ కోసం ప్రత్యేక దష్టి పెట్టాలని, భూ సేకరణ చేపట్టగానే పనుల్లో వేగం పెంచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తహసిల్దార్ పి శ్రీనివాస్, ఎంపీడీవో ఎ.రాములు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



డీఎస్సీ పరీక్ష తేదీలు పొడిగించాలి

నవతెలంగాణ-గార్ల

డీఎస్సీ పరీక్షలకు మరో 3నెలల గడువు పొడిగించాలని బీఆర్ఎస్ యూత్ విభాగం అధ్యక్షులు కట్టా రమేష్, ప్రధాన కార్యదర్శి ఎస్కె పాషా, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు సాయికుమార్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం స్థానిక తహసీల్దార్ రవీందర్‌కు వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ ప్రంకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, టెన్త్, ఇంటర్ పాసైన విద్యార్థులకు రూ.25 వేలు, డిగ్రీ పాసైన వారికి రూ.50వేలు, పీజీ పాసైన వారికి రూ.లక్ష, పీహెచ్‌డీ పాసైన వారికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలలో భాగంగా విద్యార్థులకు స్కూటీలు అందించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, ఎంపీటీసీ ఫోరం మాజీ మండల అధ్యక్షుడు శీలంశెట్టి రమేష్, కో-ఆప్షన్ ఎండీ ఖదీర్ బాబా, నాయకులు ఎండి షఫీ, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మరిపెడ

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని చేయాలని ఎస్ఎఫ్ఐ కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాలను సందర్శించారు. అనంతరం మధు మాట్లాడుతూ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం తో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా స్కాలర్‌షిప్ ఊసే ఎత్తడం లేదని అన్నారు. సరైన వసతులు లేక కళాశాల వెలవెలబోతుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి స్కాలర్‌షిప్ విడుదల చేయకపోతే ఉద్యమాలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గందసిరి జ్యోతి బసు, జిల్లా నాయకులు వీరేందర్ ప్రకాశ్,హరీష్,మహేష్ ,వినయ్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీలకు సన్మానం



నవతెలంగాణ-గూడూరు

బీఆర్ఎస్ ఎంపీటీసీలు ఇటీవల పదవీ విరమణ పొందిన సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీటీసీలు ఆరవీరన్న , బోడ కిషన్, నూకల రాధిక సురేందర్, ఈసం ప్రసన్న రమేష్, రేగ ప్రవళిక రామలింగేశ్వర రావు , గుర్రం కవిత వెంకన్న, వాంకుడు సరిత భగవాన్, నునావత్ శాంతి రవిని మండల కో ఆప్షన్ ఎండి రహీం పాషా బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, పట్టణ శాఖ అధ్యక్షులు చీదురు వెంకన్న మండలశాఖ ఉపాధ్యక్షులు కాల్సాని వేణుమాధవ్ రెడ్డి, సీనియర్ నాయకులు కటార్ సింగ్ పాల్గొన్నారు

సీపీఎస్‌ను రద్దు చేయాలి: యూటీఎఫ్

నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఎస్‌ను రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యాకుబ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఎస్జిటి, తత్సమాన ఉపాధ్యాయులు ట్రాన్స్‌ఫర్ అయి కూడా రిలీవ్ కానీ వారిని వెంటనే రిలీవ్ చేయాలని అన్నారు. ఎస్ఏ పోస్టులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ మేరకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని అన్నారు. జిల్లా కమిటీ సభ్యులు బానోతు హరినాయక్, మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్, సభ్యులు రాంజీ, రాజశేఖర్, భరత్ కుమార్, వీరబ్రహ్మం, సోమేశ్వర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించి పెండింగ్ మధ్యాహ్న భోజన బిల్లులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు గుండ్ల రాకేష్ కోరారు. బుధవారం మహబూబాబాద్ మండల కేంద్రంలోని ఈదులపూసపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి రాకేష్ మాట్లాడారు. రాష్ట్రంలో 9 నెలల నుండి బిల్లులు రాక విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదన్నారు. మన ఊరు -మన బడి పనులు మంజూరైనా పనులు పూర్తి చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సునీల్, జీవన్, సబ్యన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల

మండలంలోని సీతంపేట సమీపంలో ఉన్న పెద్ద చెరువు శిఖం భూములను కబ్జా చేసుకున్న ఆక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు యలమంచి వెంకటేశ్వరరావు, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు గుండె బోయిన నాగమణి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్‌కు సమస్యను విన్నవించారు. కొంత కాలంగా చెరువు శిఖం భూములు కబ్జాకు గురౌతున్నా అధికార యంత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. కబ్జా చేసిన ఆక్రమార్కులపై చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్‌కు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపివో రజనిని కోరారు. నాయకులు జె శ్రీను, జి దేవా, ఎ రాము, తదితరులు ఉన్నారు.

సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామంలో బుధవారం జిలకర సునీత-సురేష్ దంపతుల కూతురు అనురాధ ఇటీవల ఇంటర్ ఫెయిల్ అయి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. బుధవారం సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి చెల్లెలు సంధ్య, సౌమ్యలకు విద్యా సామాగ్రి ఇప్పిస్తామంటూ చేయూతనిచ్చారు. సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ 50 కేజీల బియ్యం,రూ.3000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాసాడి బాలాజీ రెడ్డి, మూల భూలోక రెడ్డి ఫౌండేషన్ సేవలు కొనియాడారు. మాజీ సర్పంచి నాగెల్లి జ్యోతి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీను, ఫౌండేషన్ గౌరవ సరదారులు సామల నరసయ్య,ఎర్రం శెట్టి అశోక్,గండి వీరేందర్, కొండేటి కళాధర్, కొత్తపల్లి చంద్రయ్య, మహంకాల,సారయ్య, మాజీ ఎంపీటీసీ రామ నరసయ్య పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు సన్మానం'

నవతెలంగాణ-పెద్దవంగర



మండలంలోని పెద్దవంగర కాంప్లెక్స్ పరిధి పలు పాఠశాలల్లో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల నోడల్ హెచ్ఎం బుధారపు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని అన్నారు. పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కళాధర్, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కవిరాజు, ఉపాధ్యాయులు రాజలింగం, గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

కార్మిక సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. బుధవారం కార్మికుల డిమాండ్ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నాగన్న మాట్లాడారు. మూ డోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలు ఆరంభిస్తుందని విమర్శించారు. అంగన్‌వాడీ, ఆశాలు, మిడ్ డే మీల్స్ కార్మికులకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని భవనిర్మాణ కార్మికులకు లేబర్ కార్డ్స్ తిరిగి పునరుద్ధరించాలని అన్నారు. ట్రాన్స్‌పోర్ట్ రంగం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, లైసెన్సులు ఉచితంగా ఇవ్వాలని అన్నారు. తోపుడుబండ్ల కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి స్నేహ బిందు ఐకేపీ వీఓల జిల్లా నాయకులు సుధాకర్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు విక్రమ్, వాసం దుర్గారావు, బిల్డింగ్ రంగం జిల్లా కోశాధికారి కోటేశ్వరరావు, కూలి సంఘం నాయకులు బాలు, లచ్చు, హమాలి సంఘం నాయకులు సముద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ అన్ని రంగాల కార్మికులు ధర్నా చేపట్టారు. బూర లక్ష్మి ఆధ్వర్యంలో చేపట్టిన సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నూతన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేస్తుందన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించడంతో వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అనంతరం కూడిన మెమోరాన్ని ఆర్ఐ నరసింహారావుకు వినతిపత్రం అందజేశారు. గుగులోతు రాదా, వాంకుడోత్ సునీత, జాటోతు జ్యోతి , సీనమ్మ, మంజుల, సిహెచ్. శ్రీలత, కళావతి , సునీత, విజయ, పూలమ్మ, ఉమా, పార్వతమ్మ, దేవేంద్ర, వీరయ్య, బిక్షం, ఎల్లయ్య, రాములు, ఎల్లయ్య పాల్గొన్నారు.









తొర్రూరు : నియంతృత్వ బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్డులను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా మండల డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ నరసయ్య మాట్లాడారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మార్క సంబయ్యతో కలిసి జమ్ముల శ్రీనివాస్ మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటు పరం చేస్తూ పేద, మధ్య తరగతి కుటుంబాలపై భారం మోపుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు దాటుతున్నప్పటికీ కార్మిక శాఖ మంత్రిని నియమించకుండా జాప్యం చేయడం వల్ల కార్మికులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. వెంటనే కార్మిక శాఖ మంత్రిని నియమించాలన్నారు. సీఐటీయూ నాయకులు డొనుక దర్గయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకన్న, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్ల : కేంద్ర ప్రభుత్వం తీసుక వచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి, సంఘటిత,అసంఘటిత రంగాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకురాలు చింత మౌనిక డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ జిల్లా నాయకులు నీలాదేవి, పీఎస్ఎం జిల్లా నాయకులు నాగేంద్ర పవన్ కుమార్, మహిళా సంఘం నాయకురాలు మల్లెల నాగమణి, తాళ్లపల్లి రామ, అనిత, వీరలక్ష్మి, భద్రమ్మ, భారతి, కోటమ్మ, సైదులు, మాదారు, రమేష్ ,ప్రవీణ్,డివైఎఫ్ ఐ జిల్లా నాయకులు వి.కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, గ్రామపంచాయతీ కార్మికులు, ఐకెపి వివోఏలు, క్యావెంజర్స్, మిడ్‌డే మీల్స్ కార్మికులు ధర్నా చేపట్టారు. ఎస్ కే సలీమా, ఎం రజిని , కే నిర్మల, డి జ్యోతి, సుగుణ, దేవేంద్ర, రజిత కనక లక్ష్మి ,మంగీలాల్, కొమురయ్య, శ్రావణ్, సుశీల, స్వరూప, భాష మియా, సురేష్, ప్రకాష్ రాజేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విధానాలను తిప్పి కొట్టాలి

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

నవతెలంగాణ- మరిపెడ



మతోన్మాద బీజేపీ ఆర్థిక విధానాలను తిప్పికొట్టాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ పిలుపునిచ్చారు. బుధవారం కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బెస్త సంపూర్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడి వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిహాల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. సిఐటియు జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న, లు సంఘీభావం తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ ఎల్పర్స్ యూనియన్, ఆశా కార్యకర్తల వర్కర్స్ యూనియన్ నాయకురాలు జ్యోతి, లీలాబాయి, పుష్ప, మంగమ్మ, స్వర్ణ, కవిత, కవిత, రాంబాయి, తదితరులు పాల్గొన్నారు.

వాగు దాటి... వైద్య సేవలు...

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో బుధవారం ఏజెన్సీ మారుమూల గ్రామమైన మట్టెవాడ గ్రామపంచాయతీ దొరవారి తిమ్మాపురం ఏజెన్సీ గ్రామానికి వాగులు దాటివెళ్లి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మొత్తం 42మందిని పరీక్షించి ఇద్దరి జ్వరపీడితుల రక్త పరీక్ష చేసి మందులు అందజేశారు. ఇంటింటికీ తిరిగి డ్రై డే నిర్వహించారు గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని అన్నారు. ఈ శిబిరంలో మట్టెవాడ పల్లె దావఖాన వైద్యులు దేవేందర్, నరేష్, హెచ్ఇఓ లోక్య నాయక్, సూపర్వైజర్ అరుణమ్మ, హేమలత, స్టాఫ్ నర్స్ రజిత, హెల్త్ అసిస్టెంట్స్ సర్దార్ బాబు, లాలు, ఏఎన్ఎం కవిత, ఆశ సీతమ్మ పాల్గొన్నారు.

నల్ల బెల్లం, వాహనం సీజ్.. ముగ్గురు అరెస్ట్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ నిషేధిత నల్ల బెల్లంను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని వాహనం సీజ్ చేసి ముగ్గురిని అరెస్ట్ ఏసినట్టు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా సీరోలు క్రాస్ రోడ్డు వద్ద నేషనల్ హైవేపై బుధవారం మండల పోలీసులు, సీసీఎస్ పోలీసులు ఉమ్మడిగా వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనంను తనిఖీ చేశారు. అందులో నల్లబెల్లం, పటిక బస్తాలు లభించగా స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న ముగ్గురు మాలోత్ రమేష్, బోడ రాజు తిరు, బీదురుల తరుణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. మహబూబాబాద్‌కు చెందిన భూక్య రవీందర్, బోడ అనిల్ తో కలిసి నల్లబెల్లం వ్యాపారం చేస్తున్నారు. రాజమండ్రి సమీపంలో 32 క్వింటాళ్ళ నల్లబెల్లం,3½ క్వింటాళ్ల పటిక కొనుగోలు చేసి తరుణ్ వాహనంలో చింతపల్లికి తీసుకొచ్చి సమీప తండాల్లో విక్రయిస్తున్నారు. పట్టుబడిన నల్లబెల్లం విలువ రూ.3,20,000,పటిక విలువ రూ.35000 ఉంటుంది. వాటితోపాటు వాహనాన్ని సీజ్‌చేసి నిందితులపై సిరోలు పోలీసుస్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రైతుబంధు సహకార సొసైటీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అయోధ్యపురం గ్రామంలో రైతు బంధు సహకార సొసైటీ కార్యాలయాన్ని బుధవారం రైతుబంధు సహకార కమిటీ చైర్మన్ బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. వారి తండ్రి పుల్లారెడ్డి పేరు మీద రెండు ప్లాట్ల స్థలాన్ని ఇచ్చారు. ఈ స్థలంలో ఎమ్మెల్సీ నిధులు రూ. 10లక్షలతో కార్యాలయ భవనం నిర్మించారు. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

అభివృద్ధి పథంలో సొసైటీ : చైర్మెన్ భరత్‌కుమార్‌రెడ్డి

రైతుల సహకారంతో రైతుబంధు సొసైటీ అభివృద్ధి పథంలో ముందు కెళ్తుందని రైతుబంధు సొసైటీ చైర్మన్ బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి అన్నారు బుధవారం అయోధ్య పురం గ్రామంలో రైతుబంధు సొసైటీ 5వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధి గురించి కొనియాడారు. రైతుబంధు సొసైటీలో ప్రతి రైతు కీలకం అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ కమిటీ బాధ్యులు రూపురెడ్డి మన్మోహన్ రెడ్డి, కంకటి నరసయ్య, కంకటి ఉప్పలయ్య, గూడూరు డిసిసి బ్యాంక్ మేనేజర్ జి చైతన్య, స్పెషల్ ఆఫీసర్ రవికుమార్, కార్యదర్శి కోటేశ్వర్లు, కమిటీ బాధ్యులు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా లయన్ శ్రీ రాములు జన్మదినం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం లయన్స్ క్లబ్ ఫాస్ట్ జెడ్‌సి ఎర్నం శ్రీ రాములు పుట్టినరోజు వేడుకలు తమ సొంత గ్రామం కోరుకొండ పల్లిలో ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం నిర్వహించారు. పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్ హాజరై శ్రీరాములు సమాజానికి చేస్తున్న సేవల గురించి వివరించారు. ఫాస్ట్ ట్రెజరర్ లయన్ చింతా కరుణాకర్, లయన్ వెంకటేష్, గోపి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వారసత్వ వీఆర్ఏలకు నియామక పత్రాలు అందజేయాలి

ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 3797మంది 61 ఏళ్ల సంవత్సరాల పైబడిన వీఆర్ఏల వారసులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం నాయకులు కొండ ఉప్పలయ్య ఆధ్వర్యంలో బుధవారం పాల కుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం వీఆర్ఏలను రెగ్యులర్ చేస్తూ కారుణ్య వారసత్వ నియామకాల కోసం జీవో నెంబర్ 81, 85 ప్రకారం 3797 మంది 61 సంవత్సరాలు పైబడి ఉన్న వారి వారసులకు ఉద్యోగ నియామకాల కోసం జీవోలు జారీ చేసినట్లు తెలిపారు. కానీ ఆ జీఓలపై స్టే ఉన్నందు వల్ల ఉత్తర్వులు ఇవ్వలేదన్నారు. దీంతో వారి ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, గత సంవత్సరం నవంబర్‌లో హైకోర్టు స్టే ఎత్తివేసినందున వెంటనే రాష్ట్రంలో ఉన్న వారసత్వ వీఆర్ఏలను నియామక పత్రాలు అందించి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారసత్వ వీఆర్ఏలకు న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తానని హామీనిచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, యాకన్న, కుమార్, యాకేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఐసీడీఎస్ తొర్రూరు ప్రాజెక్టు కార్యదర్శి స్వరూప

నవతెలంగాణ-పెద్దవంగర

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఐసీడీఎస్ తొర్రూరు ప్రాజెక్టు కార్యదర్శి స్వరూప అన్నారు. 'కార్మికుల కోర్కెల దినం' పురస్కరించుకొని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంగన్వాడీలు, తహసీల్దార్ వీరగంటి మహేందర్‌కు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఐసీడీఎస్ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బందికి 1972 చట్టం ప్రకారం గ్రాట్యుటీ వర్తింప చేయాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్క రించకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. సమ్మె కాలానికి వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5లక్షల చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లించాలని, పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, సంధ్యారాణి, ఝాన్సీ, సరళ, యాకలక్ష్మి, ఇందిరా, విజయలక్ష్మి, ఆండాలు, నీలవేణి, చంద్రకళ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్

నవతెలంగాణ -మరిపెడ

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని, ఈ నెల 15న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ సీతారం అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రలోని ఎంపీడీవో సమావేశం హాల్‌లో ఆ సంఘం మండల అధ్యక్షుడు గాదె అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 30న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే పెన్షనర్ల మౌన దీక్షకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈహెచ్ ఎస్ స్కీం ద్వారా అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో పెన్షనర్లకు నగదు రహిత చికిత్స వర్తింపజేయాలని, పెన్షనర్ల బేసిక్ పెన్షన్ నుండి ఒక శాతం ప్రకారం తమ వంతు కాంట్రిబ్యూషన్ ప్రతి నెల చెల్లించుటకు సమ్మతిస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి డాక్టర్లు మందులు పరీక్షల సదుపాయాలు అందుబాటులోకి తేవాలని తెలిపారు. మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు మూడు నెలల్లోనే చెల్లించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కళ్యాణం నాగేశ్వర్ రావు, ఖమ్మం వైస్ ప్రెసిడెంట్ మాధవరావు, జిల్లా సెక్రెటరీ కే. వీరయ్య, మండల జనరల్ సెక్రెటరీ వీరయ్య, ఖమ్మం సెక్రెటరీ టి. జనార్ధన్ స్వామి, సభ్యులు ఎస్. వీరాస్వామి, కొమురయ్య, బాష్పంగు వెంకయ్య, ఇద్దయ్య, రామ్మూర్తి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

దామెర విజయ్ గానకోకిల పురస్కారానికి ఎంపిక



నవతెలంగాణ- కాశీబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ కు చెందిన ధూందాం కళాకారుడు, ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా కార్యదర్శి దామెర విజయ్ కుమార్ (కృష్ణ) గాన కోకిల పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పీపుల్స్ మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర సంపత్ కుమార్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో దామెర విజయ్ కుమార్ తన ఆటపాటలతో సీమాంధ్రుల ఆధిపత్యాన్ని, అహంకారాన్ని ప్రశ్నించారని తెలిపారు. అంతేకాకుండా మూఢనమ్మకాలు బాల్యవివాహాలు కుల వివక్షత తదితర సామాజిక రుగ్మతలపై విజయ్ కుమార్ తన ఆటపాటలతో సమాజాన్ని జాగృతం చేశారన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలు గుర్తించి గాన కోకిల పురస్కారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 12న కరీంనగర్ ప్రెస్ భవన్ లో జరిగే సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులను కళాకారులను సన్మానించనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయులకు సన్మానం..



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కొంకపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఇటీవల ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల్లో స్థాన చలనం పొందినటువంటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు భిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బదిలీపై వెళ్లినటువంటి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కోతుల కుమారస్వామి, కత్రోజు వెంకటేశ్వర్లు, వోదెల సతీష్ కుమార్ బిల్లం రవీనాల యొక్క అమూల్యమైన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మద్దెల స్వప్న, మాజీ సర్పంచ్ వర్కాల రమేష్, మాజీ ఎంపీటీసీ మోహన్ రావు, మాజీ ఉపసర్పంచ్ రంగు రంజిత్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ సూర్ణ లింగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంధాన కర్తగా వెనిశెట్టి కృష్ణమూర్తి వ్యవహరించారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రూ.పదివేల విలువగల పోర్టేబుల్ మైక్ సెట్ ను పాఠశాలకు అందజేశారు.

పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలో అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి, పట్టా పాస్ పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇవ్వాలని బిజెపి జిల్లా నాయకులు నూకల నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సాదా బైనామకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భూమి అక్రమాలకు గురవుతున్నాయని వాటిని కాపాడి పక్కా ఇండ్లు మంజూరు చేసి అర్హులైన లబ్ధిదారులను ఆదుకోవాలన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం ప్రజలందరూ ఎదురుచూస్తున్న వాటి పరిష్కారం దొరకట్లేదని ప్రభుత్వం నిర్ణయించే పథకాలతో తెల్లని రేషన్ కార్డు తప్పనిసరి కావడంతో అవి లేని వారు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

బిజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిద్దాం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించి కార్మికుల హక్కులను కాపాడుకుందామని వరంగల్ జిల్లా ఆటో, ట్రాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహ బూబ్ పాషా పిలుపునిచ్చారు. కార్మికుల కోరికల దినం సందర్భంగా బుధవారం వరంగల్ తూర్పులో జిల్లా ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎండి మహబూబ్ బాషా మాట్లాడుతూ బిజెపి విధానాలను వ్యతిరేకించి కార్మిక హక్కులను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అందుకోసమే జూలై 10న కార్మికుల కోరిక దినంగా పాటించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సదానందం, ఫయాజ్, బాబా రజాక్, యాస్మిన్ ఖాన్, జామా షేక్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నిమ్మగడ్డ పరామర్శ.

నవతెలంగాణ-సంగెం.

మండలంలోని సంగెం, చింతలపల్లి, రామచంద్రపురం, తిమ్మాపురం గ్రామాలలో మాజీ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తరఫున బాధిత కుటుంబాలను బుధవారం పరామర్శించి మనోధైర్యం నింపారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ యువ నాయకుడు మెట్టుపల్లి సునీల్ తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని, ఎడ్ల రవి తల్లి మృతిచెందగా వారి కుటుంబాన్ని, చింతలపల్లి గ్రామానికి చెందిన సొసైటీ వైస్ చైర్మన్ ఆల్లెపు మల్లేష్ తండ్రి ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పరామర్శించారు. రామచంద్రాపురం గ్రామానికి చెందిన గణేష్ ట్రేడర్స్ యజమాని బర్ల యువరాజు తండ్రి, బీఆర్ఎస్ పార్టీ రైతు సమితి నాయకులు బర్ల వీరస్వామి అకాల మృతికి నివాళు లర్పించి, కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. సంగెం సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి ఇటీవల అనారోగ్యానికి గురికాగా అతన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వసునూరి సారంగపాణి, మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, నాయకులు బొంపెల్లి దిలీప్‌రావు, సుతారి బాలకృష్ణ, బొమ్మ యుగేంధర్, పూజారి గోవర్ధన్‌గౌడ్, బాబు, కోడూరి సదయ్య, శరత్, ధోపతి సమ్మయ్య జక్క మల్లయ్య, కొమురయ్య, చిన్ని,తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

గ్రామాలలో చెత్తాచెదారంతో నిండి ఉందని సరైన డ్రైనేజీ లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పరిష్కరించాలని ఎంసీపీఐ(యేఊ) మండల కార్యదర్శి జన్ను రమేష్ కోరారు. బుధవారం మండల పరిధిలోని స్థానిక ఎంపీడీవో దయాకర్ కు ఎం సీపీఐ యూ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లార్వా ఉత్పత్తి చెందకుండా వర్షాకాలంలో ప్రభలే డెంగ్యూ, మలేరియా వ్యాధుల బారిన పడకుండా వైద్య శిబిరాన్ని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని సూచించారు. కొన్ని గ్రామాలలో వీధిలైట్లు లేక సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయించాలని, ప్రజలకు ఎలాంటి వ్యాధులు సంభవించకుండా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, సాంబయ్య, అచ్చా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ఆత్మహత్య ఘటనపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలి

నవతెలంగాణ- చెన్నారావుపేట

అశ్వరావుపేటలో దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి వెంటనే సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌ఛార్జ్ మేకల సదయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ లో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాజానికి చట్టాలు అమలు చేసే స్థానంలో ఉన్న పోలీస్ శాఖ నే ఈ వివక్ష కొనసాగితే గ్రామ సీమల్లో బ్రతికే సాధారణ దళిత ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితుల పైన దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయడంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గద్దల ప్రశాంత్, మాదాసి దేవేందర్, మాదాసి రమేష్, పరికి నవీన్, సుంకర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ గుడి నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేత



నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణానికి సోమిడి గ్రామానికి చెందిన దాతలు రావుల వెంకట్నర్సమ్మ మల్లారెడ్డి దంపతులు రూ.లక్ష చందా రూపకంగా విరాళం అంద జేశారు. వెంకట్ నర్సమ్మ పుట్టిన ఊరు కావడం చేత పుట్టిన ఊరును మర్చిపోకుండా పోచమ్మ గుడికి విరాళం చేసిన గ్రామ పెద్దలు ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సుందర్‌సత్సంగ్ సభ్యులు గోగుల రాజేందర్‌రెడ్డి, వల్లెం సుధన్‌రెడ్డి, కర్ర రాజిరెడ్డి, కర్నె జంపయ్య, మాజీ ఎంపీటీసీ గాయపు ప్రచూర్ణ భాస్కర్‌రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు గాయపు మాధవరెడ్డి, ఆలేటి తిరుపతిరెడ్డి, మిలుకూరి రామచంద్రారెడ్డి, కొండం మల్లారెడ్డి, చింతిరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలి







సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా..

నవతెలంగాణ-సంగెం

కార్మికుల, భవన నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలని సీఐటీయూ మండల కన్వీనర్ దుపాకి రాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ1979 అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం, 1996 భవన, ఇతర నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, 2009 నుండి నమోదు చేసుకున్న కార్మికుల కార్డులను రెన్యువల్ చేయాలన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిళ్లను వెంటనే కార్మికులకు అందించాలన్నారు. భవన నిర్మాణంలో వాడే ముడి సరుకులైన ఇసుక, సిమెంటు,ఇటుక స్టీల్, పెయింటింగ్ ధరలు తగ్గించాలని సూచించారు. ఈకార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షులు గుండేటి స్వామి, జన్ను ప్రవీణ్, ప్లంబర్ కార్మికులు మెట్టుపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం:

తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అఖిలభారత పిలుపుమేరకు గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారి డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని జులై 10న కార్మికుల కోరికల దినాన్ని పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో ఈగల భారతికి కార్మికులు అందించారు. . ఈ కార్యక్రమంలో మండల సీఐటీయూ అధ్యక్షులు ఎస్ కే ఉస్మాన్ పాష, మండల అధ్యక్షులు బోడ వీరన్న, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గూగుల్ భిక్షపతి, కార్యదర్శి అందే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి:

అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జులై 10న కోర్కెల దినోత్సవం ను పురస్కరించుకుని బుధవారం వర్ధన్నపేట పట్టణం లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐసి డి ఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుండీ తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అంగన్‌వాడీలకు 65 సంవత్సరాలు నిండిన వారికీ టీచర్ లకు రూ.2లక్షలు, హెల్పర్లకు రూ.1లక్ష రిటైరమెంట్ బెన్ఫిట్స్ ఇవ్వాలని, పెన్షన్ గా జీతంలో సగం ఇవ్వాలని, కనీసవేతనం రూ.26వేలు లు ఇవ్వాలని ఈ ఎస్ ఐ,పీ ఎఫ్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ లతో కూడిన వినతిపత్రం తహశీల్దార్ విజయ్ సాగర్ కు అందజేశారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ ప్రభుత్వం దృష్టికీ తీసుకెళ్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు కు వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షు రాలు టి.రాజేశ్వరి, జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్య, అంగన్‌వాడీ టీచర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వీరగోని నిర్మల, గౌరవ అధ్యక్షురాలు బి.నిర్మల ఉపాధ్యక్షురాలు ఇమ్మడి అనిత, ప్రాజెక్టు అధ్యక్షురాలు జె.రేణుక, అరుణ, సత్యవతి, భారతి, స్వరూప, పద్మలక్ష్మి, మీనా, తదితరులు సుమారు 300మంది టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి







సీఐటీయూ డిమాండ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

స్కీమ్ వర్కర్లకు 14,15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మడి రవి బొగ్గ సరితలు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు ఆల్ ఇండియా డిమాండ్స్ డే లో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ జగదీశ్వర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో స్వరూప, వినోద, కాసింబి, రాజ్యలక్ష్మి సరిత, వరలక్ష్మి, రాణి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి:

స్కీమ్ వర్కర్లకు ఆశ, అంగన్వాడీ లకు 14,15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని ములుగు జిల్లా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు సమ్మక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశ, అంగన్‌వాడీ, తాపీ మేస్త్రిల సంఘం నాయకులు ధర్నా నిర్వహించి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీటీచర్‌లు సరోజన, రేణుక, సరిత, జమున రాణి, మంజుల, రమాదేవి, ఆశాలు సుధా, భాగ్యలక్ష్మి రజిత, నాగమణి, కవిత, తాపీ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట:

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎల్పీ ముత్యాలు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఆశా వర్కర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ 15 రోజుల సమ్మెలో భాగంగా కోర్కెల దినోత్సవం పురస్కరించుకొని ఆశలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ బైరి వీరస్వామికి అందజేసినట్లు తెలిపారు. ప్రైవేటీకరణ దిశగా వేసే అడుగులను మానుకోకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆశా వర్కర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు గీతాంజలి విద్యాసంస్థలలో ఉచిత విద్య..



గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపెల్లి సుబ్బారావు

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ మానేపల్లి శివ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. మృతుడు శివకు కూతురు, కుమారుడు ఉన్నారు. గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపెల్లి సుబ్బారావు బుధవారం దశదినకర్మలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పిన్నవయసులో మృతి చెందిన జర్నలిస్టు శివ పిల్లలకి పదవ తరగతి వరకు గీతాంజలి విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కూడా మండలంలో మృతి చెందిన నిరుపేద కుటుంబాలకు వేములపల్లి సుబ్బారావు అండగా ఉండి ఎంతోమంది పిల్లలకు ఉచిత విద్యను గీతాంజలి విద్యాసంస్థల ద్వారా అందిస్తున్నారు. మృతుడు శివ కుటుంబానికి సీనియర్ జర్నలిస్టులతో సహా నర్సంపేట జర్నలిస్టులు అండగా ఉండి ప్రభుత్వపరంగా వచ్చే రాయితీని శివ కుటుంబానికి అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ కోదాటి గోపాలకృష్ణ, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్, నర్సంపేట ఆర్సీలు పాలంచ సత్యనారాయణ, కుండె సురేష్, శీలం రమేష్, నల్లబెల్లి రిపోర్టర్ చిర్ర రమేష్, ఖానాపురం రిపోర్టర్లు రమేష్, వీరభద్రరావు, హరీష్ రావు, స్వామి, సోమేశ్వర్, కొమురయ్య, హరీష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ దేవేందర్‌ది రాజకీయ హత్యే..

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-రాయపర్తి

బురహాన్ పల్లి మాజీ సర్పంచ్ సూదుల దేవేందద్‌ది రాజకీయపు హత్య అని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గత నాలుగు రోజుల క్రితం దారుణ హత్యకు గురైన దేవేందర్ అంత్యక్రియలు బుధవారం నిర్వహించగా ఎర్రబెల్లి విచ్చేసి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో హత్యలు జరుగుతున్నాయని తెలిపారు. కల్మషం లేని గ్రామంలో కల్లోలం రేపిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. కేసును నీరు కార్చే ప్రయత్నం చేస్తే సహించేలేదని స్పష్టం చేశారు. ఆయనతోపాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ నాయక్, మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి, జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు తదితరులు ఉన్నారు.



నూతన శివాలయ నిర్మాణాన్ని నిర్మించాలి

అశోక్‌నగర్ గ్రామస్తులు

పురాతన శివాలయాన్ని పరిశీలించిన పురావస్తు శాఖ అధికారులు

నవతెలంగాణ-ఖానాపురం

అశోక్ నగర్ గ్రామంలోని మట్టి కోటలో ఉన్న పురాతన శివాలయాన్ని బుధవారం పురావస్తు శాఖ అధికారులు పరిశీలించారు. పలువురు గ్రామస్తులు పురాతన శివాలయం స్థానంలో నూతన శివాలయాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. తద్వారా అశోక్ నగర్ గ్రామం అభివృద్ధి చెందుతుందని, గ్రామ సమీపంలో పాకాల పర్యాటక ప్రాంతం ఉన్నందున అభివృద్ధి చెందే అవకాశాలు ఎక్కువ ఉన్నట్లు కలెక్టర్‌కి స్థానికులు వివరించారు. స్పందించిన కలెక్టర్ శివాలయాన్ని పరిశీలించి పూర్తి నివేదిక అందించాలని పురావస్తు శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే మట్టి కోటలో ఉన్న శివాలయాన్ని పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు. పరిశీలన అనంతరం పూర్తి నివేదిక కలెక్టర్ కి సమర్పిస్తామని వారు వెల్లడించారు. తదుపరి ఆదేశాల మేరకు నూతన శివాలయ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు.

నూతన శివాలయ నిర్మాణానికి సహకరించాలి

జలగం ప్రవీణ్ కుమార్, గ్రామస్తుడు

అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామంలో మట్టి కోటలో ఉన్న పురాతన శివాలయం స్థానంలో నూతన శివాలయాన్ని నిర్మాణం చేపట్టాలి. గ్రామ అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలి. గ్రామ ప్రజలు సమిష్టిగా కృషి చేస్తే ఆలయ నిర్మాణం త్వరలోనే పూర్తి చేసుకోగలుగుతాం.. కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో నూతన శివాలయ నిర్మాణానికి సహకరించాలి.



అంతర్ పంటల ద్వారా రైతులకు ఆదాయం



నవతెలంగాణ-వెంకటాపురం

అంతర్ పంటల ద్వారా రైతులు సంవత్సరానికి రూ.లక్ష చొప్పున దీర్ఘ కాలం ఆదాయాన్ని పొందవచ్చని నా బోర్డ్ డీడీ ఎం రవి చైతన్య తెలిపారు. బుధవారం పాత్ర పురం పంచాయతీలో రైతు వేదిక వద్ద. నా బోర్డ్ మా తోట కార్యక్రమంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వన సమాఖ్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, నా బార్డు వారి ఆర్థిక సహాయంతో వెంకటాపురం మండలంలోని ఎదిర, యాకన్న గూడెం, సూరవేడు, కే కొండాపురం, శ్రీరంగాపురం, తిప్పాపురం, ముర్రువానిగూడెం, ముత్తారం పాత్ర పురం, టేకులబోరు, రాచపల్లి గిరిజన గ్రామాల్లో 450 ఎకరాల్లో గిరిజన రైతులతో మా తోట కార్యక్రమంలో భాగంగా పళ్ళ తోటల అభివృద్ధి చేస్తామన్నారు. ఎకరానికి 56 మామిడి, 22 జామ, 70 టేకు మొక్కలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 10 నుంచి 12 ఎకరాల్లో ఒక బోరుబావి ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆర్గానిక్ ఎరువులు యాజమాన్యం, సస్యరక్షణ పద్ధతుల్లో టోటల్ పెంపకం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, ఏడీఏ శ్రీధర్, జిల్లా హార్టికల్చర్ అధికారి లావణ్య, ఎంపిటిసి సయ్యద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం



నవతెలంగాణ-మంగపేట

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందుతుందని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున అన్నారు. బుధవారం మండలంలోని నరసింహసాగర్ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు యమున విలేకరులతో మాట్లాడారు. మొత్తం 36 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఇద్దరు జ్వర పీడితుల, ఐదుగురు మధుమేహ వ్యాధిగ్రస్తులను, ఆరుగురు బీపీ పేషెంట్లను గుర్తించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. . ఈకార్యక్రమంలో బిహెచ్ఎస్ రాంబాయి, ఏఎన్ఎం సారమ్మ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ములుగు ఏటీడీవో దేశిరామ్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కర్ల పెల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఏటిడిఓ దేశి రామ్ నాయక్ ఆకస్మికంగా సందర్శించారు. మొదటగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు కల్తీ.శ్రీనివాస్‌తో 10వతరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నేతాజీ నగర్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా



నవతెలంగాణ-గోవిందరావుపేట

నేతాజీ నగర్ గ్రామ అభివృద్ధికి, సంఘం ఎదుగుదలకు సాయి శక్తుల కృషి చేస్తానని తండా నూతన కుల పెద్ద ధారావత్ పున్నమ్ అన్నారు. బుధవారం నేతాజీ నగర్ గ్రామంలో తండా వాసులంతా సమావేశమై గతంలో కుల పెద్దగా వ్యవహరించిన భూక్య బద్దు ఆరోగ్య కారణాల రీత్యా వైదొలగడంతో నూతన కుల పెద్దగా తండావాసులంతా ధారావత్ పున్నమ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పున్నమ్ మాట్లాడుతూ తండాలోని పెద్దలు యువకులు, మహిళలు అందరి సలహాలు సూచనలు ఆశీస్సులతో గ్రామ అభివృద్ధికి సంఘం ఎదుగుదలకు కృషి చేస్తానని అన్నారు. కుల పెద్దగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తాడ్వాయి

గత రెండు రోజుల నుండి వర్షాలు కురిసిన సందర్భంగా స్థానిక తహసీల్దార్ తోట రవీందర్ మండలంలోని ముంపు ప్రాంతమైన కాల్వపల్లి గ్రామాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్ మాట్లాడుతూ కాల్వపల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న తూముల వాగు ప్రవాహం ఉధృతి ఎక్కువైతే దగ్గరలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో వచ్చి షెల్టర్ తీసుకోవాలని సూచించారు. అనంతరం నాగమయ్య కుంటను కూడా పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ శ్రీధర్ రావు, ఆర్ఐ కీసర రాజ్ కుమార్, వీఆర్ఏ రాంబాబు తదితరులున్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ..

నవతెలంగాణ-వెంకటాపురం

జీటీఎస్ఎస్ డే కేర్ సెంటర్‌లోని గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని టేకుల బోరు, పాత్రపురం, కొండాపురం లతో పాటు వివిధ గ్రామాల్లో 500 మంది నిరు పేద విద్యార్థులకు బుధవారంనోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్ , పెన్నులు , గిఫ్ట్ ప్యాకెట్స్ లను మొర్రవని గూడెం పాఠశాల ఉపాధ్యాయురాలు పండా రాజమ్మ చేతుల మీదుగా మొర్రవని గూడెం డే కేర్ సెంటర్ లోపంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులు గా మొర్రవని గూడెం పాఠశాల. ఉపాధ్యాయురాలు పండా రాజమ్మ పాల్గొన్నా రు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ ఇన్‌ఛార్జ్‌లు మొర్రం రాజేష్, పున్నం ఆంజనేయులు, కనితి ముత్తయ్య, జయరాజు, సాధన, సంతోష్, శంకర్ రావు, స్వప్న సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణరెడ్డి, సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు రోగులకు పండ్లు స్వీట్లు పంపిణీ..

నవతెలంగాణ-మంగపేట:

యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు ఇసార్ ఖాన్ పుట్టినరోజును పురస్కరించుకొని బుధవారం యూత్ కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలోని కస్తూరిబా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు సీట్లను పంపిణీ చేశారు. ఇసార్ ఖాన్ పుట్టిన రోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందం, నాయకులు కస్పా ముకుందం, ఎడ్ల సరేష్, మల్యాల నరేష్, గద్దల సాయి, మధ్యల ప్రవీణ్, బోడ సతీష్, వేత వెంకటేష్, ఎల్పీ కిరణ్, కర్రీ సిద్ధూ మూగల చంటి కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత..

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన షేక్ మహబూబీ-మౌలానా అనే నిరుపేద ముస్లిం దంపతులకు దామెరవాయి గ్రామానికి చెందిన యువ తులు రూ.700 విలువ చేసే నిత్యవసర సరుకులు బుధవారం అందించారు. గతంలో జ్వాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాట్సప్ ద్వారా సహాయం కోరిన ఈ దంపతులకు తెలుసుకొని సహాయ సహకారాలు అందించారు. జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ దగ్గరుండి సరుకులను వారితో ఇప్పించారు. ఎవరైనా సహాయ సహకారాలు ఉంటే ఈ దంపతులకు అందించాలని కోరారు. ఈ విషయాన్ని జ్వాలా ట్రస్ట్ తాడ్వాయి మండలం కమిటీ అధ్యక్షులు మూడు నాగేశ్వరరావు, కృష్ణ భిక్షపతి, తిరుపతి వారిని అభినందించారు.

మూడో టి20లోనూ గెలుపే..

- జింబాబ్వేపై 23పరుగుల తేడాతో ఘన విజయం
- సుందర్ ఆల్‌రౌండ్ షో

హరారే: ఐదు టి20ల సిరీస్ ఆడేందుకు జింబాబ్వే పర్యటనకు వెళ్లిన భారత యువ జట్టు అద్భుతంగా రాణిస్తోంది. తొలి టి20లో నిరాశపరిచినా.. రెండు, మూడు టి20ల్లో నెగ్గి సిరీస్ ఆధిక్యతలో నిలిచింది. హరారే వేదికగా జింబాబ్వేతో బుధవారం జరిగిన మూడో టి20లో టీమిండియా 23 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 6వికెట్లు కోల్పోయి 159 పరుగులు చేసింది. డియోన్ మైయర్స్(65నాటౌట్, 49 బంతుల్లో; 7ఫోర్లు, సిక్సర్), క్లైవ్ మథండె (37, 26 బంతుల్లో; 2ఫోర్లు, 2సిక్సర్లు) బ్యాటింగ్‌లో రాణించారు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్‌కు మూడు, అవేశ్ ఖాన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-1తో ఆధిక్యతలో నిలిచింది. వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాను కెప్టెన్ శుభ్‌మన్ గిల్(66, 49 బంతుల్లో; 7ఫోర్లు, 3సిక్సర్లు), రుతురాజ్ గైక్వాడ్ (49, 28 బంతుల్లో; 4ఫోర్లు, 3సిక్సర్లు) రాణించారు. ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (36, 27 బంతుల్లో; 4ఫోర్లు, 2సిక్సర్లు) ఆకట్టుకున్నాడు. రెండో టి20లో సెంచరీతో కదం తొక్కిన అభిషేక్ శర్మ(10) నిరాశపరిచాడు. గిల్‌తో ఓపెనర్‌గా వచ్చిన



జైస్వాల్ తొలి ఓవర్లోనే రెండు ఫోర్లు, సిక్సర్‌తో తన ఉద్దేశాన్ని చాటాడు. రెండో ఓవర్లో గిల్ సైతం 4, 6, 4తో భారత్ స్కోరు రాకెట్ వేగాన్నితలపించింది. ఈ ఇద్దరూ దూకుడుగా ఆడటంతో 8ఓవర్లు ముగిసేసరికే భారత్ వికెట్ నష్టపోకుండా 67పరుగులు చేసింది. తొమ్మిదో ఓవర్లో రజా వేసిన బంతిని స్వీప్ చేయబోయిన జైస్వాల్.. బెన్నెట్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరగడంతో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన అభిషేక్ ఈ మ్యాచ్‌లో తేలిపోయాడు. కానీ రుతురాజ్ అండతో గిల్ రెచ్చిపోయాడు. మధ్వెరె వేసిన 13వ ఓవర్లో గిల్ ఓ సిక్సర్ బాదగా రుతురాజ్ 6,4 సాధించాడు. చటారా 14వ ఓవర్లో ఫోర్ కొట్టిన గిల్ 36 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. ధాటిగా ఆడే క్రమంలో గిల్.. ముజర్బని వేసిన 18వ ఓవర్లో రజాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. కానీ ఆఖర్లో రుతురాజ్ వేగంగా ఆడటంతో భారత్ భారీ స్కోరు చేసింది. అర్థ సెంచరీకి ఒక్క పరుగు దూరంలో రుతురాజ్ ఔట్ అయి నిరాశగా పెవిలియన్‌కు చేరాడు. జింబాబ్వే బౌలర్లలో కెప్టెన్ సికిందర్ రాజా, బ్లెస్సింగ్ ముజర్బనికి రెండేసి వికెట్లు దక్కాయి. నాల్గో టి20 శనివారం జరగనుంది.

స్కోర్‌బోర్డు..

ఇండియా ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)బెన్నెట్ (బి)రాజా 36, శుభ్‌మన్ (సి)రాజా (బి)ముజరబాని 66, అభిషేక్ శర్మ (సి)మరుమణి (బి)రాజా 10, రుతురాజ్ గైక్వాడ్ (సి)మధెవెరె (బి)ముజరబాని 49, సంజు (నాటౌట్) 12, రింకు సింగ్ (నాటౌట్) 1, అదనం 8. (20ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 182పరుగులు.

వికెట్ల పతనం: 1/67, 2/81, 3/153, 4/177

బౌలింగ్: బెన్నెట్ 1-0-15-0, నరవా 4-0-39-0, ఛటారా 3-0-30-0, ముజరబాని 4-0-25-2, రాజా 4-0-24-2, మసకడ్జా 3-0-25-0, మధెవెరె 1-0-19-0

జింబాబ్వే ఇన్నింగ్స్: మధెవెరె (సి)అభిషేక్ శర్మ (బి)ఆవేశ్ ఖాన్ 1, మరుమణి (సి)దూబే (బి)ఖలీల్ అహ్మద్ 13, బెన్నెట్ (సి)బిష్ణోయ్ (బి)ఆవేశ్ ఖాన్ 4, మెయిర్స్ (నాటౌట్) 65, సికిందర్ రాజా (సి)రింకు సింగ్ (బి)సుందర్ 15, ఛాంప్‌బెల్ (సి)రియాన్ పరాగ్ (బి)సుందర్ 1, మధండే (సి)రింకు సింగ్ (బి)సుందర్ 37, మసకడ్జా (నాటౌట్) 18, అదనం 5. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 159పరుగులు.

వికెట్ల పతనం: 1/9, 2/19, 3/19, 4/37, 5/39, 6/116

బౌలింగ్: ఖలీల్ అహ్మద్ 4-0-15-1, ఆవేశ్ ఖాన్ 4-0-39-2, రవి బిష్ణోయ్ 4-0-27-0, సుందర్ 4-0-15-3, అభిషేక్ శర్మ 2-0-23-0, దూబే 2-0-27-0ం

ఎంఎస్‌ఎంఈలలో | అందులోనూ కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్యా సంఖ్యా ఎక్కువే

అసంఘటిత కార్మికులే అధికం



న్యూఢిల్లీ : 2023 జనవరిలో అప్పటి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈలు) మంత్రి నారాయణ్ రాణే ఎంఎస్‌ఎంఈ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ (ఎస్‌ఐడీబీఐ) భాగస్వామిగా ఉంది. జీఎస్టీ అధికారుల వద్ద నమోదు కాని అనధికారిక సూక్ష్మ తరహా పరిశ్రమలకు ఉద్యం రిజిస్ట్రేషన్‌ను కల్పించడమే ఎంఎస్‌ఎంఈ ప్రాజెక్టు ఉద్దేశమని ఎస్‌ఐడీబీఐ తెలిపింది. ఉద్యం వేదిక కానీ, జీఎస్టీ కింద రిజిస్ట్రేషన్ కానీ అసలు సమస్యే కాదు. అయితే అనధికారిక, అధికారిక పరిశ్రమల రోజువారీ పనితీరుపై అవగాహన కోసం ఇవి ఉపయోగపడతాయి.

ఇటీవలి కాలంలో ఎంఎస్‌ఎంఈలు రిజిస్ట్రేషన్లపై దృష్టి సారించాయి. ఎంఎస్‌ఎంఈలకు సంబంధించి ప్రభుత్వం అందించే సమాచారం ఉద్యం, జీఎస్టీపై ఆధారపడి ఉంటుంది. అసలు రిజిస్ట్రేషన్ల కారణంగా ఎవరు, ఎలా ప్రయోజనం పొందుతారో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఆయా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు సంబంధించిన వివరాలు ఈ రిజిస్ట్రేషన్ల ద్వారా తెలుస్తాయి.

చట్టప్రకారం ఏర్పడని సంస్థలపై 2016లో ఎన్‌ఎస్‌ఎస్ ఓ సర్వే నిర్వహించింది. దీని ప్రకారం సంవత్సరానికి రూ.25-50 లక్షల ఆదాయం ఉన్న పరిశ్రమల యజమానుల్లో 45% మంది వస్తు సేవల (జీఎస్టీ) వ్యవస్థలో నమోదయ్యారు. అయితే వారి ఉద్యోగుల్లో 65 శాతం మంది అనధికారికంగా పని చేస్తున్న వారే. వీరిలో 1.54 శాతం మందికి మాత్రమే పీఎఫ్ చట్టం వర్తిస్తోంది.

మూడు నుండి ఐదు కోట్ల రూపాయల వార్షిక ఆదాయం పొందుతున్న సంస్థల్లో 73 శాతం వ్యాట్ కింద నమోదయ్యాయి. కానీ ఆ సంస్థల్లో పనిచేస్తున్న మొత్తం కార్మికుల్లో 70 శాతం మంది అనధికారికంగా ఉంటున్న వారే. వీరిలో 42 శాతం మంది అధికారికంగా రుణాలు తీసుకుంటే 9 శాతం కంటే తక్కువ మందికి మాత్రమే పీఎఫ్ చట్టం వర్తిస్తోంది.

మూడు నుంచి ఐదు కోట్ల రూపాయల వార్షిక ఆదాయం పొందిన వారి కంటే 12 లక్షల రూపాయల కంటే తక్కువ ఆదాయం ఉన్న వారిలో అధికారిక వనరుల నుండి రుణం తీసుకున్న వారి సంఖ్య నాలుగు రెట్లు అధికంగా ఉంది. అనధికారికంగా ఉపాధి పొందుతున్న వారి దామాషా 46 శాతం నుంచి 59 శాతానికి పెరిగింది. సంవత్సరానికి రూ.12 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం కలిగిన సంస్థలతో పోలిస్తే మూలధనాన్ని రుణంగా పొందే సంస్థల సంఖ్య నాలుగు రెట్లు ఎక్కువగా ఉంది.

సంవత్సరానికి రూ.12 లక్షల కంటే తక్కువ ఆదాయాన్ని పొందుతున్న సూక్ష్మ తరహా పరిశ్రమల్లో 56 శాతం మంది కార్మికులు అనధికారికంగానే పనిచేస్తున్నారు. రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకూ ఆదాయాన్ని కలిగిన పరిశ్రమల్లో 65 శాతం మంది అనధికారికంగా పనిచేస్తున్నారు. కోటి రూపాయల నుంచి ఐదు కోట్ల రూపాయల వరకూ ఆదాయాన్ని పొందుతున్న పరిశ్రమల్లో సుమారు 68 శాతం మంది అనధికారిక ఉద్యోగులే. రూ.12 లక్షల లోపు ఆదాయాన్ని కలిగి, ఫ్యాక్టరీల చట్టం కింద నమోదు చేయబడిన పరిశ్రమల్లో 58 శాతం మంది కార్మికులు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు.


సంవత్సరానికి రూ.25 లక్షల నుండి రూ.50 లక్షల వరకూ ఆదాయం కలిగిన సంస్థల విషయానికి వస్తే కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య 50 శాతంగా ఉంటోంది. కోటి రూపాయల నుంచి ఐదు కోట్ల రూపాయల వరకూ ఆదాయాన్ని పొందుతున్న పరిశ్రమల్లో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య సుమారు 45 శాతంగా ఉంది.








































Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.